జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 29 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 205 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 100 ఏళ్ల క్రితం ఆర్ఎస్ఎస్ ఆవిర్భావం

**ప్రధానమంత్రి నరేంద్రమోదీ**

నిస్వార్థ సేవా స్ఫూర్తి, క్రమశిక్షణలే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నిజమైన మిగతా1 2లో..

## భారత్‌ను మరింత సరిచేయాల్సిన అవసరం ఉంది

**అమెరికా వాణిజ్యశాఖ మంత్రి ప్రేలాపనలు**

అమెరికా వాణిజ్యశాఖ మంత్రి హెూవార్డ్ లుట్నిక్ మరోసారి భారత్‌పై ప్రేలాపనలు చేశారు. అమెరికాతో వాణిజ్య భాగస్వాములైన భారత్, మిగతా 2లో..



ఫ్యూచర్ సిటీలో 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువు తీరాలన్నది తన కల అని సీఎం రేవంత్ చెప్పారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం 80 ఫార్చ్యూన్ కంపెనీలే ఉన్నాయని గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీ విషయంలో చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటామన్నారు. చిన్నచిన్న విషయాలకు కోర్టులకు వెళ్లి ఇబ్బంది పడొద్దని హితవు పలికారు. ఎలాంటి సమస్య ఉన్నా నేను పరిష్కరిస్తా, దీని కోసం ఓ మెకానిజం ఏర్పాటు చేస్తామన్నారు.

# భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీ

నాకు పదేళ్ల సమయం ఇవ్వండి

- న్యూయార్క్‌ను మరిపించే నగరాన్ని నిర్మిస్తా
- ఫార్చ్యూన్ 500 కంపెనీలే లక్ష్యం
- నిజాం కాలంలో సికింద్రాబాద్ అభివృద్ధి
- కులీ కుతుబ్ షా హైదరాబాద్ కు అంకురార్పణ
- గతం నుంచి చాలా నేర్చుకోవాల్సి ఉంది
- దక్షిణాదిన పోర్ట్ లేని ఏకైక రాష్ట్రం మనది
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఫ్యూచర్ సిటీకి సీఎం రేవంత్ శంకుస్థాపన

భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, రాష్ట్రాభివృద్ధికి తీసుకున్న ఈ విప్లవాత్మక చర్యలపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీఆఫీసుకు రేవంత్ శంకుస్థాపన చేసి మాట్లాడారు మంచి సంకల్పంతో ప్రారంభించిన ఈ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుకు స్వయంగా వరుణదేవుడు కూడా సహకరించాడు అని వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి మంచి వాతావరణం, మిగతా 2లో..

## రాష్ట్ర వ్యాప్తంగా మినీ సచివాలయాలు

- అంబర్ పేట్ తరహాలో ఏర్పాటు
- కబ్జాచెర నుండి విముక్తి కల్పించాం
- బతుకమ్మకుంటను ప్రారంభించిన సీఎం

హైదరాబాద్ అంబర్ పేట్ లోని దశాబ్దాల కాలంనాటి బతుకమ్మకుంట చెరువును కబ్జాచెర నుండి విముక్తి కల్పించి, హైడ్రా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభివృద్ధి చేసిన బతుకమ్మకుంట చెరువును పున్నప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. మహిళా మంత్రులు,నగర్ మేయర్ , స్దానిక మహిళలతో కలసి బతుకమ్మలను చెరువులో వదులి , బతుకమ్మకుంట చెరువుకు పూర్వవైభవం తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మూసీ నది గురించి మాట్లడుతూ..మూసీ నదిని మురికి కూపంగా వదిలేయమని, కచ్చితంగా అభివృద్ధి చేస్తామన్నారు. నదీ పరీవాహకంలో ఇళ్లు కోల్పోయిన పేదవారికి అన్యాయం చేయకుండా, వారికి ప్రత్యామ్నాయం చూపుతామని స్పష్టం చేశారు. మూసీ అభివృద్ధిలో పరీవాహక నియోజకవర్గ ప్రజలంతా మిగతా 2లో..

# గ్రూప్-2 ఫలితాలు విడుదల

తెలంగాణలో గ్రూప్ 2 అభ్యర్థులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుభవార్త చెప్పింది. తెలంగాణలో గ్రూప్-2 ఫలితాలను టీజీపీఎస్సీఆదివారం విడుదల చేసింది. మొత్తం 783 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా, ఒక్క పోస్ట్ మినహా 782 మంది జాబితాను వెల్లడించింది. ఒక్క పోస్టు ఫలితాన్ని టీజీపీఎస్సీ పెండింగ్‌లో పెట్టింది. 2022లో గత ప్రభుత్వ హయాంలో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలైంది. అభ్యర్థులు డిమాండ్ చేయడంతో పరీక్షను వాయిదా వేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం సైతం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షల తేదీలు ప్రకటించి, 2024 డిసెంబరులో రాత పరీక్ష నిర్వహించింది. 2025 మార్చి



11న గ్రూప్ 2 పోస్టులకుగానూ జనరల్ ర్యాంకుల జాబితాను వెల్లడించింది. అనంతరం షెడ్యూల్ ప్రకారం గ్రూప్ 2 మెరిట్ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ సైతం టీజీపీఎస్సీ పూర్తి చేసింది. దసరా పండుగ నాటికి మిగతా 12లో..

## నక్సలిజం అంతానికి సిద్ధాంతపరంగా పోరాడాలి

**2026 మార్చి 31 నాటికి నక్సలిజం అంతం**

**కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు**

మావోయిస్టుల ఏరివేతపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో నక్సలిజం కేవలం ఆయుధాలతోనే అంతం కాదని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం నక్సలిజం వెనుక ఉన్న సిద్ధాంతాలపై పోరాటం చేయాలని చెప్పారు. 'నక్సల్ రహిత భారత్' పేరిట

మిగతా 12లో..



## కొత్త డిపోలు, బస్ స్టేషన్ల పునరుద్ధరణ

**రాష్ట్ర ఆర్టీసీ కీలక నిర్ణయం**



తెలంగాణ ప్రభుత్వం రోడ్డు ప్రయాణ సౌకర్యాలపై ఫోకస్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం కోసం తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ కొత్త డిపో నిర్మాణం, బస్ స్టేషన్ అప్‌గ్రేడేషన్, పునరుద్ధరణ, బస్ స్టేషన్ల ఆధునీకరణ కోసం రూ.108.02 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు ఇచ్చింది. 1. మద్దూల్ బస్ స్టేషన్ 2. నాగర్ కర్నూల్ బస్ డిపో 3. మహబూబ్ నగర్ బస్ స్టేషన్ 4. రెగొండ బస్ స్టేషన్ 5. వేములవాడ బస్ స్టేషన్ 6. గంగాధర బస్ స్టేషన్ 7. నిజామాబాద్ బస్ స్టేషన్ 8. ఘన్‌పూర్ బస్ స్టేషన్ 9. పాల్వంచ బస్ స్టేషన్ 10. మునుగోడు బస్ స్టేషన్ 11. మిగతా 12లో..

## నేటి నుంచే రూ. 5 బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ ప్రారంభం

హైదరాబాద్‌లో పేదవాళ్లకు కేవలం రూ.5కే టిఫిన్ అందించేలా.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ ప్రారంభమైంది. హరేకృష్ణ ఫౌండేషన్ సహకారంతో ఇందిరమ్మ క్యాంటీన్లలో.. సెప్టెంబర్ 29 నుంచి ఈ టిఫిన్ స్కీమ్‌ను అధికారులు స్టార్ట్ చేశారు. మొదటి దశలో 60 ప్రాంతాల్లోని ఇందిరమ్మ క్యాంటీన్లలో

మిగతా 12లో..

## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే కుట్ర?

**సీఎం రేవంత్ రెడ్డి కుట్రను తిప్పి కొట్టాలి**

**సత్యవతి రాథోడ్, మాలోత్ కవిత హెచ్చరిక**

అన్నింట్లో విఫలమవుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇప్పుడు లంబాడీలను షెడ్యూల్ జాబితా నుంచి తొలగించే కుట్ర జరుగుతోందని వార్తలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆందోళన

మిగతా 12లో..

## సాధారణ స్థితికి మూసీ నది ప్రవాహం

**వంతెనపై భారీగా బురద, చెత్తా చెదారం**



హైదరాబాద్‌ను హడలెత్తించిన మూసీ నది ప్రవాహం సాధారణ స్థితికి చేరుకుంది. మూసీ నది పరివాహకంలోని చుట్టు పక్కల ఉన్న బస్తీల ప్రజలు పునరావాస కేంద్రాల నుంచి సొంతిళ్లకు చేరుకుంటున్నారు. వరదలో మునిగిన తమ ఇళ్లను శుభ్రం చేసుకుంటున్నారు. పలు ప్రాంతాల్లో ఇళ్లలోని సామగ్రి, ఫర్నీచర్ ధ్వంసం అయ్యాయి. చాదర్‌ఘాట్‌లో లెవల్ వంతెనపై భారీగా బురద, చెత్తా చెదారం పేరుకుపోయింది. మూసారాంబాగ్ వద్ద లోయర్ బ్రిడ్జిపైనా మూసీ వరద సృష్టించిన బీభత్సం కళ్లకు కడుతోంది. చాదర్‌ఘాట్ బ్రిడ్జి రెయిలింగ్ తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోగా, అధికారులు పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. మూసారాంబాగ్ వద్ద సైతం ఇదే పరిస్థితి ఉండగా పెద్ద ఎత్తున మరమ్మతులు మిగతా 12లో..



# నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క!

**గులాబీ దండు అంతా కలికి ఆల్మట్టిని అడ్డుకుంటాం**

**రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్**

తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారాయి. ఒక వైపు స్థానిక సంస్థల ఎన్నికలపై, బీసీ రిజర్వేషన్ అంశంపై హైకోర్టు ఆదేశాలతో కాంగ్రెస్ మల్లగుల్లాలు పడుతుంది. మరోవైపు బీఆర్ఎస్ రేవంత్ రెడ్డి సర్కారును ఇచ్చిన హామీలపై కార్నర్ చేస్తునే ఉంది. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల బాకీలను ఎప్పటి కప్పుడు చెబుతూ కాంగ్రెస్ ను ముప్పు తిప్పలు పెడుతుంది.ఈ క్రమంలో బీఆర్ఎస్ తాజాగా.. అచ్చం పేటలో జనగర్జన పేరిట బీఆర్ఎస్ బహిరంగ సభను ఏర్పాటు చేసింది. దీనికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సభకు భారీగా అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు అన్నివిధాలుగా ఉ ండగా ఉండేది బీఆర్ఎస్ అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్ని నెరవేర్చకుంటా మోసం చేసిందన్నారు. అదే విధంగా ఆలమట్టి డామ్ వివాదంపై మాట్లాడుతూ.. మిగతా 12లో..

## వాహనదారులకు బిగ్ అలర్ట్..

**హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ల గడువుపై ఆర్టీఏ క్లారిటీ సెప్టెంబర్ 30 మార్చుకోవాలని సూచన**

తెలంగాణలోని వాహనదారులకు ఆర్టీఏ అధికారులు ఊరటనిచ్చే వార్త చెప్పారు. పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు కచ్చితంగా మార్చుకోవాలని.. అది కూడా

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఆర్థిక వృద్ధిపై మొండి బకాయిలదెబ్బ

పెద్దలు ఎగవేసిన మొత్తాల కారణంగా సామాన్యులకు గుదిబండగా మారింది. సామాన్యులు రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకర్లు పెద్దల అప్పులపై నోరు మెదపడం లేదు. మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యాంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. కొన్ని కేసుల్లో రుణగ్రహీతలను వదిలి బ్యాక్ అధికారులను బాధ్యులను చేస్తున్నారు.అక్రమ రుణాలకు సహకరించిన బ్యాంక్ అధికారులు మాత్రం ఊచలు లెక్కిస్తున్నారు. ఇలాంటి వారి భరతం పట్టే ఉపాయాలు ఆలోచించడం లేదు. తాజాగా బ్యాంకుల్లో దోపిడీ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాకట్టు బంగారాన్ని మాయం చేస్తున్నారు. నకిలీ బంగారంతో రుణాలు ఇప్పిస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నగదను మార్చేస్తున్నారు. ఇవి కొత్త తరహా మోసాలు బయట పడుతున్నాయి. సామాన్యుల రుణాల విషయంలో ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకులు పెద్దల విషయంలో మిన్నకుంటున్నారు. ఇకపోతే ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తమని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండి బకాయిదారుల పేర్లను వెల్లడించాలని గతంలో సుప్రీం ఆదేశించినా ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండి బకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ. 2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాభై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్తితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ. 4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ. 8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిర్వహణ వ్యయం పెరగడం, ప్రాజెక్టులకు తగు సమయంలో అనుమతులు లభించకపోవడం తదితర పరిణామాలు కంపెనీల చెల్లింపులపై ఒత్తిడిని పెంచాయి. ఇప్పటికే బ్యాంకులు మొండి బాకీల కింద కేటాయింపులు చేశాయని క్రిసిల్ రిపోర్టులో పేర్కొంది. తాజాగా మరో 20 శాతం పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నష్టాలను తట్టుకోవడానికి బ్యాంకులకు సరిపడ మూలధనం అవసరం ఉంటుంది.

## భారత్‌ను మరింత సరిచేయాల్సిన అవసరం ఉంది

మొదటిపేజీ తరువాయి..

బ్రెజిల్ వంటి దేశాలు తమ గురించి మాట్లాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. స్విట్జర్లాండ్, బ్రెజిల్, భారత్ వంటి దేశాలను అమెరికా మరింత సరిచేయాల్సిన అవసరం ఉందని నోరుపారేసుకున్నారు. వారు తమ మార్కెట్లను తెరిచి, అమెరికా ప్రయోజనాలకు హానీ కలిగించే విధానాలను వెంటనే రద్దు చేసుకోవాలని సూచించారు. ఆయా దేశాలు తమతో ఆలోచించి మాట్లాడాలని ఓ ఇంటర్వ్యూలో అన్నారు. రష్యా ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలుపెట్టాకే భారత్ రాయితీపై రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లు పెంచిందని హెూవార్డ్ లుట్నిక్ విమర్శించారు. ఇప్పటికైనా ఎవరివైపు ఉండాలనే విషయంపై మోదీ ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.అమెరికా వాణిజ్య మంత్రి లుట్నిక్ గతంలోనూ ఇదే విధంగా భారత్‌పై నోరుపారేసుకున్నారు. భారత్, కెనడా, బ్రెజిల్ వంటి దేశాలు అమెరికాలో విక్రయాలు చేపడుతూ ప్రయోజనాలు పొందుతున్నారని, కానీ, తమను మాత్రం ఆయా దేశాల్లో విక్రయాలు చేపట్టకుండా అడ్డుకుంటున్నాయని తెలిపారు. ఏళ్ల తరబడి తాము ఈ సమస్యను ఎదుర్కొన్నామని, అందుకే సుంకాలు విధించామని పేర్కొన్నారు. తమతో వాణిజ్యం చేసే దేశాలు దీనిని అంగీకరించక తప్పదని చెప్పారు. ఇరుదేశాల మధ్య సుంకాల వివాదం నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కాగా, గత కొన్ని రోజులుగా భారత్–అమెరికా మధ్య సుంకాల వివాదం నెలకొంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో అమెరికా భారత్‌పై టారిఫ్‌లను 50 శాతానికి పెంచింది. ఈ పెంపు గత నెల నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే, అమెరికా అదనపు సుంకాలు సహేతుకం కాదని భారత్ ఇప్పటికే ఖండించింది. ఈ విషయంలో దేశ ప్రయోజనాలకు కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పింది. కానీ, భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడం అంత తేలికైన విషయం కాదని, రష్యాపై చర్యల కోసం దిల్లీతో విభేదానికి సిద్ధమయ్యామని ట్రంప్ ఇటీవల తెలిపారు.

మరోవైపు భారత్, అమెరికాలకు మేలు చేసేలా, సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ ప్రకటించింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నాయని పేర్కొంది. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేసింది.

# భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీ

మొదటిపేజీ తరువాయి..

సహకరించిన సహజ పరిస్థితులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు చేస్తున్న అవాస్తవ ఆరోపణలపై ఘాటుగా



స్పందించారు. ఇక్కడ నాకేదో భూములు ఉన్నాయని, అందుకే ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని చెబుతున్నారు. కానీ ఇది నా కోసమో, నా కుటుంబం కోసమో కాదు. ఇది భవిష్యత్ తరాల భవిష్యత్తు కోసం అని స్పష్టం చేశారు."ఆనాడు కులీ కుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశాడు. నిజాం కాలంలో సికింద్రాబాద్ అభివృద్ధి జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ ఎదిగాయి. ఇప్పుడు మన వంతు వచ్చింది అని గుర్తుచేశారు. గతం నుంచి చాలా నేర్చుకోవాల్సి ఉందని, భవిష్యత్ తరాల కోసం భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం అత్యవసరమని అన్నారు.ప్రపంచ నగరాల్లో చర్చకు వచ్చే స్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఒక గొప్ప నగరంగా రూపుదిద్దుకోవాల్సిన అన్ని అర్హతలూ ఈ నగరానికి ఉన్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ దక్షిణ భారతదేశంలో పోర్ట్ లేని ఏకైక రాష్ట్రం అని చెబుతూ, మచిలీపట్నం వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకూ కేంద్రం అంగీకరించిందని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అండర్‌గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. రాబోయే పదేళ్లలో ప్రపంచంలో టాప్‌లో ఉన్న ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఫ్యూచర్ సిటీలో స్థానం కలిగి ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ప్రభుత్వం ఈ నగర అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తోందని వివరించారు.ఇందుకు మీ అందరి సహకారం అవసరం," అని ప్రజలకు పిలుపునిచ్చిన సీఎం, చిన్నచిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు రాజకీయాల ఉచ్చుల్లో పడకుండా, నేరుగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. నేను స్వయంగా కూర్చొని మీ సమస్యలు పరిష్కరిస్తాను. న్యాయం అందించడమే మా లక్ష్యం అని హామీ ఇచ్చారు. అధికారులను తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నట్టు తెలిపారు. 2025 డిసెంబర్ నాటికి ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.

"అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి, ఇక్కడి నుంచి అధికార కార్యకలాపాలు నడిపిస్తాను," అని వెల్లడించారు. ప్రపంచంలోని ఎవరైనా ఇక్కడ పెట్టుబడి పెట్టాలనుకున్నా, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చొని మాట్లాడతా అని స్పష్టం చేశారు. ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తా అన్న ఆయన ధైర్యంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి పది ఎకరాలు కేటాయించాలన్న సూచనను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుకు ఇచ్చినట్లు తెలిపారు. 2026 డిసెంబర్ లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.

## 100 ఏళ్ల క్రితం ఆర్ఎస్ఎస్ ఆవిర్భావం

మొదటిపేజీ తరువాయి..

బలాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆర్ఎస్ఎస్ వలంటీర్లు ప్రతీ పనిలోనూ 'నేషన్ ఫస్ట్'కే ప్రాధాన్యత ఇస్తారని కొనియాడారు. 100వ వ్యవస్థాపక దినోత్సవాలను ఆర్ఎస్ఎస్ ఘనంగా నిర్వహించుకుంటున్న వేళ ఆదివారం రోజు 126వ 'మన్ కీ బాత్'లో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఇంకొన్ని రోజుల్లో మనం విజయదశమిని జరుపుకోబోతున్నాం. ఓ కారణం వల్ల ఈసారి విజయదశమి చాలా స్పెషల్‌గా నిలువనుంది. సరిగ్గా 100 ఏళ్ల క్రితం విజయదశమి పండుగ రోజునే ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించింది. ఈ విజయదశమి రోజునే ఆర్ఎస్ఎస్ శత వార్షికోత్సవం కూడా జరగనుంది. ఆ సంస్థ వందేళ్ల ప్రస్థానం అపూర్వమైంది మాత్రమే కాదు, స్ఫూర్తిదాయకమైంది కూడా. వందేళ్ల క్రితం ఆర్ఎస్ఎస్ ఏర్పాటైన సమయానికి మన దేశం బానిస సంకెళ్లలో ఉంది. శతాబ్దాల తరబడి బానిస సంకెళ్లలో బందీ అయినందు వల్ల భారతీయుల ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవాలకు మానిపోని గాయమైంది. దేశ ప్రజల్లో ఆత్మన్యూనతా భావం ఏర్పడింది. అందుకే దేశానికి స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమో, సైద్ధాంతిక బానిసత్వం నుంచి స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయం సమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇందుకోసం స్వదేశీ తయారీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 126వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగించిన ప్రధాని అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి ధరించాలని కోరారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై మహాత్మా గాంధీ ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించారని గుర్తు చేశారు.



కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ గత 11 ఏళ్లుగా మళ్లీ పెరుగుతోందని అన్నారు. ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని కోరారు.రానున్న రోజుల్లో వరుసగా పండుగలు ఉన్నాయి. ప్రతి పండుగకి మనం వస్తువులను కొనుగోలు చేస్తాం. ఈసారి జీఎస్టీ ఆదా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఒక బలమైన సంకల్పంతో పండుగలను మరింత ప్రత్యేకంగా మార్చొచ్చు. ఈ దఫా పండుగలను స్వదేశీ ఉత్పత్తులతోనే జరుపుకుంటామని నిర్ణయించుకుంటే, పండుగ తాలుకా సంతోషం మరింత రెట్టింపు అవుతుంది. షాపింగ్ చేసే సమయంలో ఓకల్ ఫర్ లోకల్ మంత్రాన్ని గుర్తుంచుకోవాలి. దేశంలో తయారైన వస్తువులనే కొనండి. చేనేత, హస్తకళాకారులు రూపొందించిన ఉత్పత్తులనే ఇంటికి తీసుకెళ్లండి. భారత పౌరులు కష్టపడి తయారు చేసిన వస్తువులనే వినియోగించండి. వీటిని పాటించడం ద్వారా మనం కేవలం వస్తువులను మాత్రమే ఇంటికి తీసుకెళ్లడం లేదు. ఒక విశ్వాసాన్ని తీసుకెళుతున్నాం. ఆత్మ నిర్బర భారత్ సాకారం కావాలంటే అందుకు స్వదేశీ ఒక్కటే మార్గని అన్నారు. మన పండుగలే మన సంస్కృతిని కలకాలం సజీవంగా ఉంచుతాయి. 'ఛట్ పూజ' సందర్భంగా మనం అస్తమిస్తున్న సూర్యుడిని పూజలతో గౌరవిస్తాం. 'యునెస్కో అపూర్వ సాంస్కృతిక వారసత్వ జాబితా'లో 'ఛట్ పూజ'ను చేర్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ చేరిక జరిగితే, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ప్రజలు ఈ పండుగ ప్రాధాన్యం గురించి తెలుసుకోవడం మొదలుపెడతారు. అంతర్జాతీయ పండుగగా 'ఛట్ పూజ' మారుతుంది. కొంతకాలం క్రితం మా ప్రభుత్వం చొరవ వల్లే కోల్‌కతా దుర్గాపూజను యునెస్కో జాబితాలో చేర్చారు" అని మోదీ తెలిపారు.అమర్ షహీద్ భగత్ సింగ్ ప్రతీ భారతీయుడికి స్ఫూర్తిప్రదాత. ప్రత్యేకించి దేశ యువతకు ఆయనంటే చాలా ఇష్టం. భగత్ సింగ్ జయంతిని(సెప్టెంబరు 27) పురస్కరించుకొని దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను మనమంతా గుర్తుకు తెచ్చుకోవాలి. ప్రఖ్యాత గాయకురాలు దివంగత లతా మంగేష్కర్ ఆలపించిన దేశభక్తి గీతాలు నేటికీ అందరికీ గుర్తున్నాయి. ఆదివారం రోజున ఆమె జయంతి జరుగుతోంది. భగత్ సింగ్, లతా మంగేష్కర్‌లకు నా నివాళులని అన్నారు. లతా మంగేష్కర్ పాడిన దేశభక్తి గీతాలను ప్రధాని మోదీ కొనియాడిన తర్వాత, ఆమె ఆలపించిన 'జ్యోతి కలశ్ ఛల్కే' పాటను ప్లే చేశారు. ఇక ఈ ప్రసారం సందర్భంగా మహిళా నేవీ అధికారులు లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపలతో ప్రధాని మోదీ సంభాషించారు. 'ఐఎన్ఎస్‌వీ తరిణి' అనే బోటులో సాహసోపేతంగా, ఎంతో పట్టుదలతో నావికా సాగర్ పరిక్రమను నిర్వహించినందుకు వారిద్దరిని ఆయన అభినందించారు

## రాష్ట్ర వ్యాప్తంగా మినీ సచివాలయాలు

మొదటిపేజీ తరువాయి..

సహకరించాలని కోరారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో పేదలను గుర్తించి, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను



సూచించాల్సిందిగా వేదికపైనే అధికారులను ఆదేశించారు. ఈ బాధ్యతను నగర ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అప్పగించారు. మూసీ పొడుగునా ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా ఇందుకు సహకరించాలని కోరారు.నగరంలో కేవలం 2 సెంటీమీటర్ల వర్షపాతానికి సరిపడా డ్రైనేజీ వ్యవస్థ ఉందని, ప్రస్తుతం వాతావరణంలో చాలా మార్పులు రావడం వల్ల కేవలం గంటా, రెండు గంటల వ్యవధిలో దాదాపు 40 సెంటీమీటర్ల వర్షపాతం నమోదౌతోందని సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో గొలుసుకట్టు చెరువుల అవసరం ఎంతో ఉందన్నారు. చెరువుల అనుసంధానంతో వరద ముప్పు నుండి నగరాన్ని కాపాడగలమన్నారు. చెరువులను ఆక్రమిస్తే తాట తీస్తామని హెచ్చరించారు. నగరానికి మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఆలోచనతోనే హైడ్రా పేరిట కొత్త వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. అయితే హైడ్రా ఏర్పాటు చేసినపుడు కొంతమందికి అర్థం కాలేదు, మరి కొందరికి అర్థమైనా కబ్జాలను కాపాడుకునే క్రమంలో లేనిపోని ఆరోపణలు, విమర్శలు చేశారు. ఆ విమర్శలన్నిటికీ సమాధానమే బతుకమ్మ కుంట అని ముఖ్యమంత్రి చెప్పారు. పాత సహవాస దోషంతో తమ్మిడికుంటలో ఆక్రమించిన భూమిని ఇవ్వడానికి సినీ నటుడు నాగార్జున తొలుత ఇవ్వడానికి అడ్డు చెప్పినా.. తర్వాత తనంతట తానుగా వచ్చి 2 ఎకరాల భూమిని చెరువు అభివృద్ధికి ఇచ్చారని సీఎం



అన్నారు.అంబర్‌పేట నియోజకవర్గంలో మినీ సచివాలయంలా, అన్నిప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణాలు చేపడతామని సీఎం రేవంత్‌రెడ్డిగారు అన్నారు. ఇక్కడ ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యాయాలు ఏ ఒక్కటీ లేదని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెబితే ఆశ్చర్యమేసిందన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి వెంకటేశ్ మాదిరి నగరంలోని అన్నినియోజకవర్గ శాసనసభ్యులు ముందుకు రావాలన్నారు. బతుకమ్మకుంట అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు చేసిన కృషిని కొనియాడారు. ఈ కుంటకు ఆయన పేరు పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచన మేరకు తప్పనిసరిగా వీహెచ్ ఆర్ బతుకమ్మకుంట అని నామకరణం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.కొంతమంది కబ్జాదారులు మాయమాటలు చెప్పి మోసగిస్తే.. పేదలు బలి కావద్దని సీఎం శ్రీ రేవంత్‌రెడ్డి సూచించారు. తక్కువ ధరకు వస్తుందని ఎవరూ ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నభూములు కొనవద్దన్నారు. పేదల పేరిట ఇళ్లు నిర్మించి తర్వాత అమ్ముకునే ముఠానాయకులున్నాయని, వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మాది ప్రజా ప్రభుత్వం.. ప్రజలెవరినీ మేం కష్టపెట్టం.. పేదలకు అండగా నిలబడతామని సీఎం చెప్పారు.బతుకమ్మ కుంట చెరువు అభివృద్ధిలో అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ వాటిని అధిగమించి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. ఒకప్పుడు ముళ్ల పొదలతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా.. కబ్జాలచెరలో ఉన్న బతుకమ్మకుంటను అభివృద్ధి చేశామన్నారు. మొత్తం 16 ఎకరాలుండగా.. ఇప్పటికే చాలావరకు నివాస ప్రాంతాలు వచ్చేయగా, మిగిలిన 5.15 ఎకరాలలో చెరువును అభివృద్ధి చేశామని తెలిపారు. మొదటి విడతగా చేపట్టిన 6 చెరువుల పునరుద్ధరణలో భాగంగా బతుకమ్మకుంట మొదటిదని, త్వరలో మరిన్నిటిని తీర్చిదిద్దుతామన్నారు. చెరువును అభివృద్ధి చేసే క్రమంలో నివాసాల జోలికి వెళ్లలేదన్నారు.

# పల్లెలో పంచాయతీ రిజర్వేషన్ల లొల్లి

- పెరిక పల్లె పంచాయతీ రిజర్వేషన్ మార్చాలని స్థానికుల ఆందోళన



**కడెం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ల లొల్లి కొనసాగుతోంది. ఎస్సీలు లేని గ్రామాలలో ఎస్సీలకు కేటాయించారు. ఎస్సీ లు లేని పెరిక పల్లె పంచాయతీ సర్పంచ్ పదవిని ఎస్సీ లకు రిజర్వేషన్ చేయడం విడ్డూరమని గ్రామ లో బీసీ లు ఆందోళనకు దిగారు. ఈ రిజర్వేషన్ ను వ్యతి రేకిస్తూ స్థానికులు ధర్నా, రాస్తా రోకో నిర్వహించారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం లోని పెరిక పల్లె గ్రామ పంచాయ తీని ఎస్సీ లకు కేటాయించిన సర్పంచ్ రిజర్వేషన్ లలో ఎస్సీలు లేని చోట ఎస్సీ రిజర్వే షన్ కేటాయించడం పై స్థానిక రహదారిపై గ్రామస్తులు ధర్నా, రాస్తారోకో చేపట్టి రిజర్వేషన్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ పెరిక పల్లె గ్రా మంలో 99 శాతం ఉన్న బీసీ ల దగ్గర ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని ఎస్సీ లు కేవలం నలుగురు మాత్రమే ఉన్నారని, ఎస్సీ లు అసలే ఆ పంచాయతీ పరిధిలో లేరని, గతంలో కూడా ఎస్సీ సర్పంచ్, 2 వార్డ్ మెంబర్లు ఇచ్చారని, ఆది సరికాదని, పెరిక పల్లె గ్రామంలో బీసీలు అధికంగా ఉన్నారని, ప్రభుత్వ అధికారులు వెంటనే సవరణ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు కేటాయించడంలో ప్రభుత్వం, అధికారులు విఫల మయ్యారని గ్రామస్తులు ఆరో పించారు. అదేవిధంగా కడెం మండలంలో సైతం రిజర్వేషన్లు కేటాయించడంలో అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబ డుతుందని స్థానికులు ఆరోపి స్తున్నారు. వెంటనే రిజర్వేషన్లు సవరణలు చేయాలని స్థాని కులు కోరుతున్నారు.

## అంబేద్కర్ నగర్ దుర్గామాత సేవలో ఎమ్మెల్యే దంపతులు





**ఖానాపూర్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోగల దుర్గా మాత మండపంలో శరన్నవ రాత్రుల సందర్భంగా ఆది వారం ఉదయం ఎమ్మెల్యే దంపతులు ద్రుపద బొజ్జు పటేల్ తో పాటు కుమారులు తనీష్ పటేల్ నీతిష్ పటేల్ కుటుంబ సభ్యులు కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అమ్మవారికిపంచాభృత అభిషేకం చేసి దుర్గామాత దీక్షాపరులతో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు నగర్ దుర్గామాత మండపంలో సైతం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ జన్నారపు విజయలక్ష్మి శంకర్ జొన్నరపు భూమన్న మేదరి రాజేశ్వర్ హారతి తో పాటు అంబేద్కర్ నగర్ భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## పీసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ



**జన్నారం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** పీసిఆర్(పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ లోని రాంనగర్ కాలనీలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని చీరలను అందజేసినట్లు పీ సిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేసిన పూర్ణచందర్ రావుకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాలనీ మహిళలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చకినాల భూమేష్, చింతల సతీష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి నరసయ్య, గాజుల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో ఉచిత నృత్య శిక్షణ శిబిరం



**కాగజ్ నగర్ రూరల్, సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని బాలభారతి స్కూల్‌లో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, మోక్షిత డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో దసరా సెలవుల సందర్భంగా గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు ఉచిత నృత్య శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జడ్‌పిఎస్‌ఎస్ స్కూల్ పెట్రోల్ పంప్, గౌట్ హైస్కూల్, శిశుమందిర్ హైస్కూల్, భట్టుపల్లి గౌట్ హైస్కూల్ విద్యార్థులతో పాటు పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. శిక్షణ శిబిరాన్ని జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్ మరియు కేశవ్ సర్ సందర్శించి, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉచితంగా నృత్య కళను నేర్పిస్తున్న డాన్స్ మాస్టర్ డోంగ్రే సంతోష్ ను అభినందించారు. మాస్టర్ డోంగ్రే సంతోష్ మాట్లాడుతూ, శిక్షణ పొందిన విద్యార్థులతో వచ్చే నెలలో ప్రత్యేక నృత్య ప్రదర్శన నిర్వహిస్తామని, ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తామని తెలిపారు. సుమారు 60 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. వీరిలో జడ్.పి.ఎస్.ఎస్ స్కూల్ పెట్రోల్ పంప్, ఓల్డ్ హైస్కూల్, కేరళ స్కూల్, డి.ఏ.వి స్కూల్, శిశు మందిర్ హైస్కూల్, వివేకానంద జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఉన్నారు.



# సుప్రీంకోర్టు మీద మాకు భరోసా ఉంది

- వచ్చే రోజుల్లో లంబాడాలు ఎస్టీ జాబితా నుండి తొలగి పోవాల్సిందే
- మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి) :** సుప్రీంకోర్టు పై నాకు నమ్మకం ఉంది త్వరలోనే లంబాడాలు ఎస్టీ జాబితా నుంచి తొలగి పోవాల్సిందే నని మాజీ ఎంపీ రాజగోపాల్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు స్వయం బాపూరావు స్పష్టం చేశారు. భద్రాచలం లో తొమ్మిది తెగల ఆదివాసీ సంఘాల ధర్మ యుద్ధం భారీ భహిరంగ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బా పూరావు హాజరయ్యారు. ముం దుగా సభ వేదికపై ఉన్న మహ నీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభ లో తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుంచి ఆదివాసీ లు భారీగా తరలి రావడంతో సభ స్థలం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరా వు మాట్లాడుతూ తమకుసు ప్రీంకోర్టు మీద భరోసా ఉందని, ఆదివాసీలకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. రాబోయే కొన్ని రోజుల్లోనే లంబాడ, సుగాలి సోదరులు ఎస్టీ జాబితా నుంచి తొలిగిపోవాల్సిందే నని అన్నారు. రాజ్యాంగం ప్రకారం లంబాడిలు ఎస్టీలు కాదని, తొమ్మిది తెగల ఆదివాసిలకు దక్కాల్సిన రిజర్వేషన్‌లను లంబాడీలు తీసుకుంటూ అమా యక ఆదివాసీలకుఅన్యాయం చేస్తున్నారన్నారు. తాము రాజ్ గోండ్ సేవ సమితి తరపున రా ష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా ధర్నాలు, ర్యాలీలు, సభల ను నిర్వహిస్తున్నమాన్నారు. ఆర్టికల్ ప్రకారం లంబాడిలు ఎస్టీలు కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్ర ధాని నరేంద్ర మోదీలు సుప్రీం కోర్టుకు నివేదికలు ఇచ్చి ఆది వాసులకు న్యాయం చెయ్యా లన్నారు.

# వాంకిడి మండల రిజర్వేషన్లు సక్రమంగా జరగలేదు



### అధికారాల తీరుని తప్పు పడుతున్న దళిత సంఘాలు

**వాంకిడి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన మండల జడ్పీటీసీ, ఎంపీపీ, రిజర్వేషన్లు సక్రమంగా జరగలేదని ఇందులో ఎస్సీ వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని అంబేద్కర్ సంఘం,భారతీయ బౌద్ధ మహాసభ,సిద్దార్థ యువజన సంఘం నాయకులు వాపోయారు.ఆదివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండల వ్యవస్థ ఏర్పడి నప్పటి నుండి అన్ని వర్గాల వారు రాజకీయ లబ్ది పొందారు కాని ఎస్సీ వర్గానికి మాత్రం మండల స్థాయి అవకాశం రాలేదని వారు పేర్కొన్నారు. 1972లో వాంకిడి మండలం పంచాయతీ సమితిగా ఉన్నపుడు తీర్యాని, కెరమెరి, వాంకిడి మూడు మండలాలు ఉన్నవని, అప్పుడు అసిఫాబాద్ పట్టణానికి చెందిన అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి తిరుపతి షావుకార్ అధ్యక్షులుగా ఉన్నారని,అనంతరం వచ్చిన ఎస్టీ రిజర్వేషన్‌తో కేరమేరి మండలానికి చెందిన మడవి రాజు సమితి అధ్యక్షులుగా ఉన్నారు, అనంతరం మండలాలుగా ఏర్పడ్డ తర్వాత ఎంపీపీ, జడ్పిటిసి పోస్టులు వరుసగా ఎస్టీ, బీసీ, జనరల్‌గా మాత్రమే నిర్ణయించారు కానీ ఎస్సీ వర్గానికి ఇప్పటివరకు రిజర్వేషన్లు ఇవ్వబడలేదని వారన్నారు. ఇలా ప్రతిసారి మనరానికి చెందిన ఎస్సీ వర్గానికి అన్యాయం జరుగుతుందని వారన్నారు ఈసారైనా రొటేషన్ పద్ధతిలో మండల ఎంపీపీ జడ్పిటిసి పోస్టులు ఎస్సీ వర్గానికి దక్కుతాయని ఆశించినప్పటికీ నిరాశ ఎదురయిందని వారు పేర్కొన్నారు అసిఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్న పని చేస్తున్న కిందిస్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారులకు మండలంపై పూర్తి అవగాహన లేకపోవడమే దీనికి కారణమని వారు ఆరోపించారు. మండలంలో పనిచేస్తున్న కిందిస్థాయి నుంచి మండల స్థాయి అధికారులు వారి పార్టీకి వారు సొంత నిర్ణయాలు తీసుకొని ఉన్నత స్థాయి అధికారులకు నివేదికను పంపడం వల్ల ఎస్సీలకు తరచుగా అన్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. 1985లో ఏర్పడ్డ మండల వ్యవస్థలో నేటి వరకు 40 సంవత్సరాలు గడిచిన ఒకసారి కూడా మండల పదవులు ఎస్సీలకు రిజర్వ్ చేయ బడలేదని,ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్లను పునర్ సమీక్ష చేయాలని లేనియెడల ఈ విషయంపై కోర్టును ఆశ్రయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, నాయకులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, సిద్దార్థ యువజన సంఘం నాయకులు దుర్గం ప్రశాంత్, ప్రతాప్ రామ్ టికె, డోంగ్రి రమేష్, నాగసేన్ ఉప్రే,దుర్గం మనోజ్, వెంకటి జాడే, కొయ్యల మహేష్, కొబ్రగడే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆదర్శంగా తీసుకొని సమస్యలపై రాజులేని పోరాటం చేయాలి



**వాంకిడి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** భగత్ సింగ్ ఒక ప్రభావవంతమైన భారతీయ విప్లవకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఇలాంటి విప్లవ కారులను ఆదర్శంగా తీసుకొని తమ సమస్యల కోసం రాజులేని పోరాటం చేయాలని భారతీయ బౌద్ధమహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జవాన్ బుద్ధ విహార్‌లో భగత్ సింగ్ 118వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా పాల్గొని ఆయన మాట్లాడారు. స్వరాజ్యం కోసం 23 ఏళ్ల వయసులో బ్రిటిష్ వారిచే ఉరితీయబడ్డారని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడటానికి హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ (హెచ్‌ఎస్‌ఆర్‌ఏ)లో చేరి, సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీపై బాంబు దాడి వంటి విప్లవాత్మక చర్యలలో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో అతని త్యాగం వలన అతను "షహీద్ భగత్ సింగ్" (అమరవీరుడు భగత్ సింగ్) గా పరిగణించబడ్డారని. ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం మాట్లాడిన సీనియర్ నాయకులు, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు జైరాం ఉప్రే, నాయకులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, రామ్తెకే ప్రతాప్ లు మాట్లాడుతూ వలస వాద పాలనకు వ్యతిరేకంగా భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం రావాలని సమసమాజం ఏర్పడాలని మనిషిని మనిషి దోచుకునే వ్యవస్థ పోవాలని 23 ఏళ్ల చిరుప్రాయంలోనే తన ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన విప్లవకారుడు కామ్రేడ్ షహీద్ భగత్ సింగని .స్వాతంత్ర్యానంతరం భావితరాలకు అన్ని హక్కులు సౌకర్యాలు లభించాలని ఆశించారని, కానీ నేటి పాలకులు స్వార్ధ రాజకీయాలతో ప్రజల్ని దోచుకుంటూ అభివృద్ధికి దూరంగా నెట్టి వేస్తున్నారని,78 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో విద్యా వైద్యం మౌలిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందని ద్రాక్షగానే ఉన్నాయి.ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై యువత,చేసుకొన్న నిరుద్యోగులు భగత్ సింగ్ స్ఫూర్తి తో పోరాటాలకు సన్నద్ధం కావాలని మతోన్మాదానికి వ్యతిరేకంగా నిలబడాలి.మద్యం మత్తు గంజాయి డ్రగ్స్ నిషేధం కోసం ఐక్యపోరాటాలకు సన్నద్ధం కావాలి.అందరికీ విద్య అందరికీ వైద్యం అందరికీ ఉపాధి అవకాశలకోసం రాబోయే రోజుల్లో భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దీపక్, మహేష్, దుర్గ అమల్, మనోజ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :** స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ జయంతి వేడుకలను ఆదివారం రాజేష్ పివాల్, రాణి పివాల్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాల ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాజేష్ పివాల్ మాట్లాడుతూ భగత్ సింగ్ పంజాబీ జాట్ సిక్కు కుటుంబంలో 27 సెప్టెంబరు 1907న పంజాబ్‌లోని లియాల్‌పూర్ జిల్లాలోని బంగా గ్రామంలో అప్పటి బ్రిటిష్ ఇండియా నేటి పాకిస్తాన్‌లో జన్మించాడు విద్యావతి ఆమె భర్త కిషన్ సింగ్ సంధులకు భగత్ సింగ్ జన్మించారు. లాలా లజపత్ రాయ్ మరణం,సాండర్స్ హత్యల తరువాత 1928లో భారత్ లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది.అయితే కమిషన్ సభ్యుడిగా ఒక్క భారతీయుడిని కూడా నియమించక పోవడంతో భారత రాజకీయ పార్టీలు దానిని బహిష్కరించాయి. ఫలితంగా దేశవ్యాప్తంగా పలు నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి. 30 అక్టోబరు 1928న కమిషన్ లాహోర్ ను సందర్శించినప్పుడు సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా లాలా లజ్పత్ రాయ్ నేతృత్వంలో నిశ్శబ్ద అహింసా పద్ధతిలో ఒక నిరసన కార్యక్రమం జరిగింది. అయితే హింస తలెత్తడానికి పోలీసులు కారణమయ్యారు.లాలా లజ్పత్ రాయ్ ఛాతీపై పోలీసులు లాఠీలతో కొట్టారు.దాంతో అతను తీవ్రంగా గాయపడ్డారు.ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. పోలీసు అధికారి స్కాట్ను హతమార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్గురు, జై గోపాల్. సుఖ్వ థాపర్లతో అతను చేతులు కలిపాడు. స్కాట్ను గుర్తించిన జై పాల్ అతనును కాల్చమంటూ సింగ్ కు సంకేతాలిచ్చాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ %అ. ఆ%. సాండర్స్ కనిపించినప్పుడు సింగ్ కు జై పాల్ సంకేతమిచ్చాడు. ఫలితంగా స్కాట్కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంటపడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. భగత్ సింగ్ ను పిన్న వయసులోనే బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జయంతి వేడుకల్లో హెచ్ రవీందర్, సుందిళ్ల రాజన్న, దానపల్లి తిరుపతి, రామిరెడ్డి, లక్ష్మి దేవి, నక్కవెంకటస్వామి, కుమార స్వామి, కొమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# 30వ తేదీననే బతుకమ్మ

- ప్రభుత్వ నిర్ణయాన్ని గౌరవించాలి
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మ రమేష్



**కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** కాగజ్ నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం ప్రకటించిన తేదీనే బతుకమ్మ పండుగను జరుపుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 30వ తేదీని బతుకమ్మ పండుగగా అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో, కొంతమంది వ్యక్తులు రాజకీయ లబ్ధి కోసం తమ అవసరాల ప్రకారం తేదీల్లో మార్పులు చేయడం సరైంది కాదని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మ రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ అంతటా 30వ తేదీనే బతుకమ్మ ఆడాలి. మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు. కాబట్టి అది మంచి రోజు కాదని చెప్పడం తప్పుడు అర్థం. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి అన్నారు. అలాగే, ఇప్పటి వరకు పట్టణంలో బతుకమ్మ కోసం చెరువు, కుంట, నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం 30వ తేదీని ప్రకటించినందున అందరం అదే రోజున బతుకమ్మ పండుగను జరుపుకోవాలి. ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం సరికాదు అని పిలుపునిచ్చారు

## వైభవంగా గంగనీళ్ల జాతర



**సారంగాపూర్, సెప్టెంబర్ 28, (ప్రజాజోతి) :** సారంగపూర్ మండలంలోని అడెల్లి మహాపోచమ్మ ఆలయాన్ని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి దర్శించుకున్నారు. ఏటా గంగనీళ్ల జాతర వైభవంగా నిర్వహిస్తున్నట్లు అన్నారు.దిలావర్‌పూర్ మండలం సాంగ్వి గ్రామంలోని గోదావరి నదికి కాలినడకన వెళ్లి, నగలు శుద్ధి చేసుకుని వస్తారని తెలిపారు. గంగనీళ్ల జాతర ముగింపు సందర్భంగా వచ్చిన భక్తులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో అల్లోల మురళీధర్ రెడ్డి ,మాజీ మండల అధ్యక్షుడు అల్లోల గోవర్ధన్ రెడ్డి,మాజీ డీసీఎంస్ చేర్మెన్ అయిర నారాయణ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మాణిక్ రెడ్డి,ధర్మాజీ రాజేందర్, అడెల్లి దేవస్థాన చైర్మన్ భోజ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు మాధవ్ రావ్, వెంకట్ రామ్ రెడ్డి,మాజీ ఎంపీపి మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాజీ అడెల్లి దేవస్థాన చైర్మన్ అయిటి చందు,పతని భుమేష్, అడెల్లి గ్రామ మాజీ సర్పంచ్ సూచిరిత రాజు, ప్రకాశ్ రెడ్డి, పాకాల రామచందర్,బీసీ సంఘం అధ్యక్షుడు భాస్కర్, రవి కిరణ్, సంజీవ్, రాఘవేందర్, వినయ్, తదితరులు ఉన్నారు.

## కళ్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



**కడెం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** మండలంలోని లింగా పూర్ గ్రామంలో గల రాజ రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో స్వామి వారి కళ్యాణమండపం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ 30 లక్షల నిధులు మంజూరు చేసింది. దీంతో ఆదివారం ఖానాపూర్ నియోజక వర్గ ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఈ కళ్యాణ మండప నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం దుర్గ మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన ప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఆకుల లచ్చన్న ,ముస్కు రాజేందర్ రెడ్డి, గోస్కుల మల్లే ష్, బొంగు గంగన్న, ఆలయ క మిటి చెర్మన్ మాదాసు రాజేంద ర్, గుండా సతీష్, గ్రామస్తులు తదితరులు పా ల్గొన్నారు.

## కళాకారులను గుర్తించి జీవనభృతి కల్పించాలి



**జన్నారం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం కళాకారులను గుర్తించే జీవనభృతి కల్పించాలని శ్రీ రాజరాజేశ్వర భజన మండలి జిల్లా అధ్యక్షుడు దుర్ శెట్టి వెంకటా చారి, జిల్లా సెక్రటరీ రమేష్ చారి లు కోరారు. జన్నారం మండలం ఇందనపెల్లి గ్రామంలో ఆదివారం రోజున శ్రీ రాజరాజేశ్వర భజన మండలి నూతన కమిటీని స్టేట్ అధ్యక్షుడు దేశ్ ముఖ్ పాండే ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు, సెక్రటరీ ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొత్తపల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా మూల నారాయణ గౌడ్, జనరల్ సెక్రెటరీగా కండ్లే తిరుపతి, సలహాదారులుగా పాపా గౌడ్, బుచ్చయ్య, గౌరవ అధ్యక్షులుగా జునుగురి లచ్చయ్య,దుంపటి రామన్న లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం ఉన్న యక్షగానం, వీధి నాటకాలు ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానం వలన పూర్తిగా వెనుక పడిపోయిందని కావున ప్రభుత్వం కళాకారులను గుర్తించి జీవనభృతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన భజన కళాకారులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ



**రెబ్బెన, సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :** రెబ్బెన మండల కేంద్రంలో బూతులలో ఈరోజు జరిగినటువంటి కార్యక్రమంలో నరేంద్ర మోడీ గారి 126 వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన ప్రజలు పెద్దలు వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్రాజు రాంబాబు, మండల కన్వీనర్ సునర్ కార్ తిరుపతి, ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లేష్ స్థానిక వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**దండేపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** దండేపల్లి గవర్నమెంట్ హైస్కూల్లో 2007-2008 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమ గురువులను సన్మానించరు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనుభవాలను యోగక్షేమాలను పంచుకున్నారు. ఉత్సాహంగా గడిపారు.

### రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్ కుమార్‌కి
# ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 28:** జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా అలంపూర్ బాల బ్రహ్మేశ్వర స్వామి దర్శనానికి వెళ్తున్న రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్ కుమార్ యాదవ్ కి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి చౌరస్తాలో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జోగుల రవి,జిల్లా గద్వాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలిశ్రీనివాసులు,అలంపూర్ జోగులాంబ దేవస్థానం ధర్మకర్త సరస్వతి ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్యామ్, మార్కెట్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి, నాయకులు పెద్ద లక్ష్మన్న, బీచ్పల్లి, రాజు, తిమ్మాపురం బలరాం, ప్రభాకర్, వెంకటన్న, తదితరులు పలికారు.

# ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి

నివాళులర్పించిన పి వై ఎల్, జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య



**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 28:** భగత్ సింగ్ జయంతి సందర్భంగా దానయ్య మాట్లాడుతూ.. భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగ పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని అన్నారు.మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు,యువకులు విప్లవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో స్వతంత్ర పోరాటానికి యువతీ, యువకులు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ మతోన్మాద ఫాసిస్టు భావజాలాన్ని ప్రతి మనిషిలో చుప్పించడం కోసం బలవంతపు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మతోన్మాద ఫాసిస్టు భావజాలానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రతి మనిషిని అణచివేస్తున్నారు. నక్సలిజం పేరుతో అమాయకులైన ఆదివాసీలను గిరిజనులను వందలాది మందిని తమ రక్షణ బలగాల చేత చంపి వేస్తున్నారు దేశంలో ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు పాలకులు, రక్షణ బలగాలు నక్సలిజం పేరుతో ప్రజలను, ఆదివాసీలను విద్యార్థులను, యువకులను, మేధావులను సైతం సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధిస్తూ, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో నిత్యం మరణ హోమాన్ని కొనసాగిస్తున్నారు.ఈ మతోన్మాద ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం, మోడీ అమిత్ షా ద్వయం సాగిస్తున్న మారణకాండ కు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఈ దోపిడీ వ్యవస్థను కూల్చివేయడానికి సిద్ధపడాలని అన్నారు. అదే పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలోలత్తిపురం రవి, రాము, ఆంజనేయులు, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

### కొల్లాపూర్ మండలం పెంట్లవెల్లి మండల
# పరిధిలో ఉన్నప్పుడు రిజర్వేషన్లు నమూనా

**కొల్లాపూర్ సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి.**రెండు మండలాల పరిధిలోని ఉన్న గ్రామాల ఎంపీటీసీల సర్పంచుల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న సర్పంచ్ల రిజర్వేషన్లు. 1.అమరగిరి ఎస్టి లేడీస్. 2.అంకిరావుపల్లి. %బతీ (ష%) 3.బోడ బండ తండా. ఎస్టి జెన్స్.4.బోయలపల్లె నరసింహారావు పల్లి.బీసీ. లేడీస్.5.చింతలపల్లి. బిసి.%స్త్ర. %6.జవాయిపల్లి. ఎస్సీ లేడీస్.7. కుడికిల్ల బిసి జెన్స్.8.లక్షకుతండా ఎస్టి జన్స్. 9.మాచినేనిపల్లి. ఎస్సీ జెంట్స్. 10.మొలచింతలపల్లి. బిసి జెన్స్. 11.ముక్కిడిగుండం. %ఖతీ%. లేడీస్.12. నార్లాపూర్ బిసి జెన్స్.13. రామాపురం. %ఖతీ%. జెన్స్.14. సింగోటం %బతీ%. జెన్స్. 15.సోమశిల. ఎస్సీ లేడీస్.16.తాళ్ల నరసింహాపురం. బీసీ లేడీస్.17. ఎల్లూరు ఎస్సీ జన్స్.18.ఎనబెట్ల. బీసీ లేడీస్. అనంతరం కొల్లాపూర్ మండల పరిధిలోని ఉన్న గ్రామాల ఎంపీటీసీల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. 1.కుడికిల్ల బీసీ లేడీస్. 2.సింగోటం బీసీ లేడీస్. 3.ఎన్నబెట్ల బిసి జెన్స్. 4.చింతలపల్లి %బతీ% జన్స్. 5.తాళ్ల నర్సింగాపురం బీసీ జెంట్స్. 6.రామాపురం %బతీ% జెన్స్. 7.ఎల్లూరు ఎస్సీ జెంట్స్. 8.బోడబండ తండా ఎస్సీ లేడీస్. 9.మొల్ల చింతలపల్లి %బతీ% లేడీస్.10. నార్లాపూర్ ఎస్సీ జెన్స్. పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. 1.జటప్రోలు ఎస్సీ లేడీస్. 2.గోపులాపురం బీసీ లేడీస్.3.సింగవరం బిసి జనరల్. 4.కొండూరు జనరల్. 5.తడకల భావితాండ జనరల్.6.పెంట్లవెల్లి బీసీ జనరల్. 7.మంచాలకట్ట జనరల్ లేడీస్.8. మాద స్వామి నగర్ ఎస్సీ జనరల్. 9.ఎంగంపల్లి తాండ జనరల్ లేడీస్.10. మల్లేశ్వరం బీసీ లేడీస్.పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న గ్రామాలలో ఎంపీటీసీల రిజర్వేషన్లు ఇలా ఉ న్నాయి. 1.జటప్రోలు ఎస్సీ జనరల్. 2.గోపులాపురం బీసీ జనరల్.3. కొండూరు జనరల్ లేడీస్.4. పెంట్లవెల్లి ఒకటి బీసీ లేడీస్. రెండవది పెంట్లవెల్లి జనరల్.5.మల్లేశ్వరం బీసీ జనరల్. గ్రామలో ఎంపీటీసీల రిజర్వేషన్ లు సర్పంచ్ల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.

### భగత్ సింగ్ జీవితం భారత దేశ
# యువత, విద్యార్థులకు స్ఫూర్తిదాయకం



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 28( ప్రజాజ్యోతి)** కామ్రేడ్ భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా. నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ భగత్ సింగ్ నగర్ ,భగత్ సింగ్ భవన్ లో కామ్రేడ్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు ,అసమాన ధైర్యసాహసాలకు ప్రతీక అయిన షహీద్ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్, యువతకు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి దేశం కోసం పోరాడేందుకు స్ఫూర్తినిచ్చారు.ఆయన ఆలోచనలు, ధైర్యం మరియు సమాజంలో సమానత్వం, న్యాయం కోసం చేసిన పోరాటం నీతి ఈ రోజున కూడా మనలను ప్రేరేపిస్తుంది.భగత్ సింగ్ ఆశయాలైన స్వాతంత్ర్యం, సామాజిక న్యాయం,దేశభక్తిని కొనసాగించేందుకు కట్టుబడి ఉన్న వ్యక్తి కామ్రేడ్ భగత్ సింగ్ దేశ పురోగతి కోసం కృషి చేయాలని దేశ యువత విద్యార్థులకు పిలుపునిచ్చిన గొప్ప విప్లవ వీరుడు భగత్ సింగ్, నేడు దేశంలో రాష్ట్రంలో ప్రజా, కార్మిక, యువత, విద్యార్థి వ్యతిరేక విధానం అనుసరిస్తూ, మూడవిశ్వాసాలను పెంచి పోషిస్తూ ప్రజల మధ్య కులమత విద్వేషాలను రెచ్చగొడుతూ వాళ్ల రాజకీయ పబ్బం గడుపుకోవడానికి పాలకులు అనేక కుట్రలు పన్నుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కామ్రేడ్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా. అయినా స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో ,కుల మతా అసమానతలకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించాల్సిన బాధ్యత యువత,విద్యార్థులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో (టియుసిఐ) జిల్లా కార్యదర్శి బినరసింహ, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ,నాయకులు సలీం, (పిడిఎస్ యు) జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ,జిల్లా నాయకులు రాజు (పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షులు శారద, జిల్లా కార్యదర్శి సౌజన్య ,జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, జిల్లా నాయకులు సునీత, సుజాత, అనిత, (పివైఎల్) నాయకులు వెంకటేష్, లక్ష్మప్ప తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ గంజాయి
# మత్తుపానియాల నిర్మూలనకై పోరాడుదాం

– యువత భవిష్యత్తును కాపాడుకుందాం




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** కామ్రేడ్స్ భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా కోటకొండ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యాదగిరి , దేశం కోసం 29 ఏళ్లకే ఊరి కంబాన్ని ముద్దాడి బ్రిటిష్ వారి గుండెల్లో వణుకు పుట్టించిన నిజమైన దేశ స్వాతంత్ర భక్తుడు షహీద్ భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని దేశంలో సాగుతున్న అమెరికా సామ్రాజ్యవాదం కులం మతం గంజాయి మత్తు డ్రగ్స్ లాంటి వాటికి వ్యతిరేకంగా యువత పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు హాజీ, పి వై ఎల్ నాయకులు అంజి జి.మీరు, పి వై ఎల్ జిల్లా మాజీ నాయకులు ఇస్మాయిల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుభాష్ ,రాజు, జి. వెంకట్ రాములు, మిట్టే కాశీం, బి.మహమ్మద్ రఫీ, బి. మౌలాలి, జి రాఘవేంద్ర, రామచందర్‌లు పాల్గొన్నారు.

### శ్రీ లలితా త్రిపుర
# సుందరి దేవి అలంకారంలో వాసవి మాత



**మల్దకల్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా నవరాత్రి ఉత్సవాలు 7వ,రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం అమ్మవారిని శ్రీ లలితా త్రిపుర సుందరిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్,రవి చైతన్య,ప్రద్యుమ్నలు విశేష పూజలు,చండీ హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన,మంగళ హారతులు చేశారు.ఆదివారం పూజా దాతలు మనసాని నాగరాజు అండ్ సన్స్,కట్టా తిమ్మయ్య అండ్ సన్స్,కందుకూరి అశోక్ బ్రదర్స్,ఇల్లూరు సాయికుమార్ రాంప్రసాద్ బ్రదర్స్ గంగా సత్యనారాయణ అండ్ సన్స్ పచ్చిపులుసు శ్రీనివాసులు అండ్ సన్స్ మంజూర్ల బెల్లంకొండ రాఘవయ్య చిగుళ్ళ పళ్ళ బుచ్చయ్య ఎస్ఎల్వి మెడికల్ ఏజెన్సీ గద్వాల్ వారు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు,పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ మహచండీ అవతారంలో అమ్మవారి దర్శనం



**మల్దకల్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా నవరాత్రి ఉత్సవాలు 7వ,రోజు వైభవంగా జరుగుతున్నాయి.మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ఆదివారం అమ్మవారిని శ్రీ మహాచందిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు శ్రవణ్,మహిళలు విశేష పూజలు,నిర్వహించి పరమాన్నం నైవేద్యంగా సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన,మంగళ హారతులు చేశారు.సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని,భక్తి గీతాలు,కోలాటాలు నిర్వహించి,బతుకమ్మ ను పలు రకాల పూలతో ఏర్పాటు చేసి,గీతాలు పాడి,పూజలు నిర్వహించి సాంప్రదాయంగా గంగలో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులభాంధవులు, పిల్లలు, మహిళామణులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో
# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయవెంకటేష్ చేరిక





**దేవరకద్ర సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ మార్కెట్ చైర్మన్ మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు విజయ వెంకటేష్ ఆదివారం పెద్ద మొత్తంలో సిసికుట మండల పరిధిలోని దమగ్నాపురం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా ఎమ్మెల్యే ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తాము ఎప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వెంకటేష్ తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసము నిరంతరంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. అలాగే మండల పరిధిలోని బలుసుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సరోజ శంకర్ ఆ స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలయ్యా. మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫారుక్ అలీ, కొండ గోవర్ధన్ రెడ్డి, కొండ అంజన్ కుమార్ రెడ్డి, రఘువర్మ, బాలస్వామి, బుచ్చన్న, ఆంజనేయులు, హనుమంతు, ఆంజనేయులు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

### జనగర్జనలో భాగంగా
# పట్టణంలో వెలసిన హోల్డింగ్స్

– అచ్చంపేట గులాబీమయం
– జన గర్జనకు భారీగా తరలివస్తున్న.. శ్రేయోభిలాషులు





**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి** అచ్చంపేట కేటీఆర్ జన గర్జన సభ నేపథ్యంలో ఆదివారం అచ్చంపేట అంతా గులాబీమయం అయింది.. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో ఫ్లెక్సీలతో పాటు పెద్ద పెద్ద హోల్డింగ్స్ ఏర్పాటయ్యాయి.. దీంతో నల్లమల్ల జన గర్జన సభకు గులాబీ శ్రేణులు భారీగా తరలి వచ్చారు.. గర్జన సభకు అచ్చంపేట ఇంచార్జ్ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జన గర్జనకు జనాలు భారీగా తరలివచ్చారు.

### స్నేహితునికి
# చేయూత నిచ్చిన తోటి మిత్రులు




**కల్వకుర్తి,సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో క్లాస్ మెంటు మేకల ఆంజనేయులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న క్లాస్ మెంట్లు వారి ఇంటికి వెళ్లి ఆంజనేయులు ఆరోగ్యం పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉందని తెలుసుకొని తక్షణమే 14 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు క్లాస్మేట్లు అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసనిచ్చారు. అందజేసిన వారిలో జగన్మోహన్ రెడ్డి, తిరుమలేష్, నర్సిరెడ్డి, రవి, ఉన్నారు.

### మహా చండీ అవతారంలో
# భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 28.** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలో సాలార్ నగర్ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు అమ్మవారు మహా చండి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బంటు ఆంజనేయులు కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరించారు. అనంతరం మహిళలు భక్తి శ్రద్ధతో అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అర్చకుడు ఈరన్న స్వామి గ్రామ పెద్దలు యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొనసాగుతున్న దుర్గామాత పూజలు




**అడ్డాకుల. సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి )** దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని అడ్డాకుల మండల కేంద్రంలోని షిరిడి శివాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన దుర్గామాతకు పూజలు అభిషేకాలు కొనసాగుతున్నాయి. దుర్గామాత మాల ధారణ వేసిన భక్తులు మహిళలు, ఆదివారం ఉదయం, రాత్రి, సమయంలో ఘనంగా దుర్గామాతకు అభిషేకాలు చేశారు. మండల కేంద్రానికి చెందిన ఆవుల సుజాత, రవికుమార్ గౌడ్ దంపతులు అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు నైవేద్యం, ప్రసాదాలు అందజేశారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణ కేంద్రంలోని దామెర చెరువు, పశువుల సంత వద్ద జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పట్టణానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఈ వేడుకలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.

## భవాని దేవి అవతారంలో అమ్మవారు





**పరకాల, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు శ్రీ భవాని దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించడం జరిగింది. అన్న ప్రసాద వితరణ దాత బండి సౌజన్య రాజు(శివ వైన్స్) సహకారంతో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, కాచం గురు ప్రసాద్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, శాలిని శివుడు, శ్రీకాంత్, నిఖిల్, సాయి, రాకేష్, రాజేంద్రప్రసాద్, సత్యం, వర ప్రసాద్, భరత్, చరణ్, శివ, రజనీకాంత్, అశోక్, మనోహర్ పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన పంచాయితీ కార్యదర్శి



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పస్తం శివకృష్ణ పట్టుదలతో చదివి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2, గ్రూప్ 3, అరత సాధించారు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2 సాధించిన అభ్యర్థులకు ఉద్యోగాలు కేటాయించింది దానిలో భాగంగా శివకృష్ణకు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఉద్యోగం పొందారు. వరంగల్ ఏనుమాముల ప్రాంతానికి చెందిన శివకృష్ణ నిన్నటిదాకా తమ దగ్గర విధులు నిర్వహించి తమలో ఒకరిగా కలిసిపోయి పంచాయతీ కార్యదర్శి గా అందరి మన్ననలు పొంది నేడు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించడంతో తిమ్మాపూర్ గ్రామ ప్రజలు ఆయన తల్లిదండ్రులు పస్తం ఎల్లయ్య భాగ్యలక్ష్మి లు హర్షం వ్యక్తం చేశారు.

## పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





**వరంగల్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన యం. సాంబరెడ్డి, పి. జైపాల్, పోతు లక్ష్మారెడ్డి, డి. వెంకటేశ్వర్లు, యం. సాంబయ్య, కె. వెంకన్న, డి. సమ్మిరెడ్డి, యం. లక్ష్మీ నారాయణ, పి. శ్రీనివాస్ రాజు, ఎస్. సదయ్య లు ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించి, శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మవారి రథోత్సవం మహోత్సాహం

**అమ్మవారిని దర్శించిన భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు - పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**హన్మకొండ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో జరుగుతున్న దేవిశరన్నవరాత్రి మహోత్సవాలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రధాన అర్చకులు ప్రత్యేక ఆంగికార ప్రార్థనలు చేసి అమ్మవారిని భవానీమాతగా అలంకరించారు. అర్చకులు మాట్లాడుతూ–"ఎక్కడైతే భోగముంటుందో అక్కడ మోక్షం ఉండదు. ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ భోగం ఉండదు. కానీ అమ్మవారి భక్తులకు మాత్రం భోగమూ, మోక్షమూ రెండూ కలుగుతాయి. శాస్త్రోక్తంగా భవానీ రూపంలో ఆరాధించడం వల్ల సమస్త భోగాలూ సిద్ధిస్తాయి" అని తెలిపారు. రథోత్సవం మహోత్సాహం అను సుక్తితో సాయంత్రం వైభవంగా రథోత్సవం నిర్వహించారు. జీవన రథాన్ని సజావుగా నడిపే సంకేతంగా అమ్మవారి రథాన్ని లాగితే జీవితంలో సాఫల్యం కలుగుతుందని నమ్మకం. అందుకే వేలాది మంది భక్తులు పోటీ పడుతూ అమ్మవారి రథాన్ని లాగారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. అర్చకులు వివరణ రేపు అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు భక్తులకు ఆధ్యాత్మిక వివరణ ఇచ్చారు."నవరాత్రుల్లో మూలా నక్షత్రం రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయకూడదు. ఆ రోజు సరస్వతీదేవిని పూజించడం ద్వారా ఆమె అనుగ్రహం పొందాలి. పిల్లలకు అక్షరారంభం కోసం మాఘ శుద్ధ పంచమి – శ్రీపంచమి అత్యుత్తమమైన రోజు" అని ఆయన వివరించారు. ఆదివారం ఉభయదాతలుగా జోషుల కామేశ్వర శర్మ – కిరణ్ మని దంపతులు, బాకరాజు చంద్రశేఖర రావు – రాజశ్రీ దంపతులు వ్యవహరించారు. వారికి ఆలయ ఈ.ఓ రామల సునీత వస్త్రములు, ప్రసాదములు బహుకరించారు. అమ్మవారి దర్శనార్థం వచ్చిన ప్రముఖులలో భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దంపతులు, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ దంపతులు ముఖ్యులు. వీరిని ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు, మోత్కూరి మయూరి, ఈవో రామల సునీత, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం స్నపన మండపంలో ప్రముఖులకు మహాదాశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు, ప్రసాదములు అందజేశారు.





# రుద్రేశ్వరీదేవికి ఐరావత వాహన సేవ

**వాహన సేవలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**హన్మకొండ 28 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** చారిత్రాత్మక వేయి స్తంభాల రుద్రేశ్వర ఆలయంలో రుద్రేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ఏడవ రోజు ఆదివారం ప్రాతఃకాలం నిత్యానిక కార్యక్రమాలు శాస్త్ర విధానంతో ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకము నారికేలాభిషేకం సుగంధ ద్రవ్య పరిమళ అభిషేక పూజలు నిర్వహించి, అనంతరం అమ్మవారిని కాత్యాయని దేవిగా అలంకరించి షోడశోపచార పూజలు చేసి చిత్రాన్న నైవేద్యం సమర్పించి నీరాజనం మంత్ర పుష్పం నిర్వహించి రుద్రేశ్వర దేవిని ఐరావతం వాహనంపై వాహన సేవ నిర్వహించడం జరిగింది. ఈ వాహన సేవలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి శ్రీకర్ కిషోర్, రవీందర్ రెడ్డి మహిళలు భక్తులు అందరూ ఢంకా నాదాలతో డమరుక వాయిద్యాలతో వాహన సేవ నిర్వహించారు. అనంతరం యాగశాలలో రాజేందర్ రెడ్డి దంపతులు సందీప్ శర్మ, విజయకుమార్ చార్యులు గణపతి నవగ్రహ హోమం దేవీ సప్తర్షత సూక్తంతో 18 అధ్యా యాలతో వివిధ రకాల పుష్పా. ఫలాలతో మహాచండి హోమం నిర్వహించారు ఎమ్మెల్యే రాజేందర్రెడ్డి సిఎంఆర్ షాపింగ్ మాల్ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించి సాయంకాల సమయంలో సుధాకర్ రావు శిష్య బృందం వారిచే కూచిపూడి నృత్యాలు నిర్వహించనైనది. విజయవాడకు చెందిన కనకదుర్గాదేవి భక్తులు ఈ సందర్భంగా అనంత తేజో వ్యాపకమైన ఆదిపరాశక్తి అనేక రూపాలలో అమ్మవారు భక్తులను అనుగ్రహిస్తారని తెలియచేశారు. వైదిక కార్యక్రమము గంగు ఉపేందర్ శర్మ నిర్వహించగా ఆలయ ఈవో డి అనిల్ కుమార్ పర్యవేక్షించారు.

# ఎం సిపిఐ యూ సీనియర్ నాయకులు పొనుగోటి చంద్రమౌళి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆయన భౌతికానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు**



**చెన్నారావుపేట సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామానికి చెందిన కామ్రేడ్ పొనుగోటి చంద్రమౌళి (86) మృతికి యంసిపిఐ (యు) తరఫున జోహార్లు అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుత కామ్రేడ్ చంద్రమౌళి కమ్యూనిస్టు పార్టీ కి ఆకర్షితులు అయినప్పటి నుంచి మరణించే వరకు పార్టీ అంటే ఎంతో అభిమానం ఆప్యాయత తో పని చేసిన కామ్రేడ్. కామ్రేడ్ ఓంకార్, కామ్రేడ్ సోమ రాజన్న గార్లతో కలిసి పాపయ్య పేట తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి అహోరాత్రులు కృషి చేశారు. పార్టీ అభివృద్ధి ని ఓర్వలేని పెత్తందారులు, అరాచక శక్తులు పార్టీ క్యాడర్ పై నిర్బంధాలు చేసినపుడు మొక్క ఓని దైర్యం తో కార్యకర్తలకు అండగా నిలిచిన కామ్రేడ్ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల్లో ముందు ఉండి కార్మికులకు అండదండగా నిలిచి పోరాట పలాలు సాధించిన చరిత్ర కామ్రేడ్ చంద్రమౌళి ది. ఇది సహించలేని నాటి పెత్తందారులు ప్రజా వ్యతిరేక శక్తులు నాటి పీపుల్స్ వార్ దళాన్ని తీసుకుని వచ్చి కామ్రేడ్ చంద్రమౌళి ని చంపటానికి దాడి చేయించారు. ఈ దాడి లో కామ్రేడ్ చంద్రమౌళి చని పోయారు అని గుండాలు విడిచి వెళ్ళారు కానీ కార్యకర్తల సహా కారంతో సరి అయిన సమయంలో కామ్రేడ్ ఓంకార్ సహకారంతో వైద్యం చేయించటం వలన తీవ్రమైన గాయాలతో బతికి బయటపడ్డారు. అయిన కామ్రేడ్ చంద్రమౌళిని పాపయ్య పేటకు వస్తె చంపి తీరుతాం అని కరపత్రాలు పోస్టర్లు వేయడం తో కామ్రేడ్ చంద్రమౌళి వరంగల్, నర్సంపేట పార్టీ ఆఫీసులో నే కాలం వెళ్ళదీయాల్సిన పరిస్థితి వచ్చింది.

వృద్ధాప్యంలో ఆ దెబ్బలు కామ్రేడ్ చంద్రమౌళి ని తీవ్రంగా బాధించిన పరిస్థితి ఏర్పడింది. కామ్రేడ్ చంద్రమౌళి పాపయ్య పేటలో గ్రామ సర్పంచ్ లను గెలిపించటంలో కానీ కామ్రేడ్ ఓంకార్ ఐదు సార్లు అసెంబ్లీ కి ఎన్నికైన ఫలితాల్లో కానీ,చెన్నారావుపేట సొసైటీ జిల్లాలో అభివృద్ధి చెందిన తీరు కు ప్రముఖ న్యాయవాది అర్శన పెల్లి వెంకటేశ్వరరావు గెలుపొందటంలో కానీ, వారి సోదరుడు రాజేశ్వర్ రావు తొలి చెన్నారావుపేట మండల అధ్యక్షుడిగా గెలుపొందటంలో కానీ విశేషమైన పాత్ర కామ్రేడ్ చంద్రమౌళి గారిది.

కామ్రేడ్ చంద్రమౌళి ఉప్పరి పెద్ద గంగులు, తాళ్ళ శ్రీ రాములు, ఛుర్ణం రాంచందర్ గౌడ్ ఇతర కామ్రేడ్సు తో కలిసి పాపయ్య పేట చుట్టూ పక్కల పార్టీ నిర్మాణం అభివృద్ధికి అంకిత భావంతో నిలిచిన కామ్రేడ్.

పార్టీ కి తమ తమ అవకాశ వాదంతో స్వార్ధం తో రాజినామా చేసి బూర్జువా పార్టీల్లో చేసినప్పటికీ, పార్టీ ని విడువకుండా కష్టకాలంలో గట్టిగా నిలబడి సభలు సమావేశాల్లో పాల్గొంటూ తన పద్యాలు, కవిత్వంతో కార్యకర్తలను ఉత్తేజితులను చేసిన కామ్రేడ్ చంద్రమౌళి మరణించటం పట్ల పార్టీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్నను డెమోక్రసీ రైతు కూలీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు, నాగెల్లి కొమురయ్య, డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్, సీనియర్ నాయకులు బిల్ల భూపాల్ రెడ్డి, మొగ్రిశ్రీను, గోరేమియా, జయంతారావ్ ఎల్ల గౌడు.

# బతుకమ్మ సంబరాలకు జీ.పీలకు నిధులు కేటాయించని రాష్ట్రప్రభుత్వం

**మహిళలు పాడే బతుకమ్మ పాటల్లో ప్రభుత్వ వైఫల్యాలే వినిపిస్తున్నాయి**



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం, ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించాలి, మాకు విద్య వైద్యం ఉచితంగా అందించాలి, మద్యపానాన్ని నిషేధించాలి, మాకు రిజర్వేషన్లు, భద్రత,ఉపాధి,గౌరవం కావాలి. రైతులకు నేరుగా యూరియాను అందించాలని ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ నర్సంపేట పట్టణంలోని జ్యోతిబసు నగర్ కాలనీలో బహుజనుల బతకమ్మ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలు ఉత్సాహంగా ఆనందంగా పాల్గొంటున్న వేళలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు మాత్రం ప్రజల జీవితాలకు చేదు అనుభవాలను మిగులుస్తున్నాయని మహిళలు " బతుకమ్మ నీ పూలలో రంగుల్లాగా మాకు సంతోషాలు రావాలి. కానీ ప్రభుత్వ వైఫల్యాల వల్ల మా జీవితాలు కన్నీటి చరిత్రలు అయిపోయాయని", మహిళలందరూ సంతోషంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడం, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఇస్తామన్న చీరలు సకాలంలో అందించకపోవడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పండుగ అయినా బతుకమ్మను రాజకీయ ప్రదర్శనకు వేదికగా మార్చడం కాకుండా, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వర్షాల వల్ల రైతులు నష్టపోయిన పంటకు పంట నష్టం పరిహారం అందించాలని, యూరియా కొరతను నివారించాలని, మహిళా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆరోగ్యశ్రీ సేవలను తక్షణమే పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు పుట్టపాక సునీత, గడ్డం స్వరూప, బెజ్జంకి అచల, ఈర్ల అనుష, మోటం సుహాసిని, మేడిద ప్రమీల, పిట్టల అనిత, గడ్డం నిర్మల, పుట్టపాక రవళి, లక్ష్మి, పుష్ప, జ్యోతి, సుశీల, ఐలమ్మ,రామక్క, రజిత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ




**చెన్నారావుపేట సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** చెన్నారావుపేట మండలం లింగపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కామగోని సూరయ్య ఇటీవల మరణించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కామగోని సూరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పీసీసీ సభ్యులు పెండెం రామనంద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్,మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ నర్సంపేట మండల అధ్యక్షుడు కత్తి కిరణ్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ చింతల సాంబరెడ్డి బైరీ మురళి మాధవరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్, మాజీ ఉప సర్పంచ్ తప్పేట స్వామి, ముత్యాల శ్రీనివాస్, వెనకతల ఇంద్రయ్య,గొట్టే ఐలయ్య,గొట్టే శివకుమార్, నరిగె శ్రీనివాస్, ముత్యాల సాంబయ్య, మైదం సతీష్, తప్పేట అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో జరుగుతున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో ఆదివారం పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, ఎమ్మెల్యే స్థానిక భక్తులతో కలసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం వారు రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు కూడా హాజరయ్యారు. అక్కడ గ్రామస్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు ప్రతీకలు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాత్రుత్వం, ధైర్యం పెరుగుతాయి. ఇటువంటి పండుగలు గ్రామాల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు చిన్నారులకు మన సంప్రదాయాలను పరిచయం చేస్తాయి. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం అని పేర్కొన్నారు. అలాగే, ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించి క్షేమం, ఆనందం పొందాలని సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో అభయ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్ ,పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,ముద్ర బోయిన వెంకన్న, కాశీనాథం, కొండూరు కార్యకర్తలు వివిధ గ్రామల మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాకినేని వీరయ్య దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామం గుంటూరు పల్లి లో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆదివారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామ ర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జనగు అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడు, మండల పార్టీ నాయకులు పూసమధు, మాజీ సర్పంచులు గారే నరసయ్య, చిన్నాల రాజబాబు పార్టీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి ఎంపిటీసీ సర్పంచ్ ల రిజర్వేషన్లు ఖరారు

వలిగొండ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి) : ప్రస్తుతం జరుగనున్న పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలక రిజర్వేషన్లు శనివారం అధికారులు ఖరారు చేశారు. జెడ్పిటిసి బిసి జనరల్, ఎంపిపి జనరల్ మహిళా, 17 ఎంపీటీసీలకు వలిగొండ 1వ జనరల్ మహిళా, వలిగొండ 2 వ జనరల్, వలిగొండ 3 వ బిసి జనరల్, నాతాళ్లగూడెం జనరల్, గోకారం జనరల్ మహిళా, గోల్నేపెల్లి బిసి జనరల్, సంగె%శీ% ఎస్సీ జనరల్, ప్రొద్దటూరు బిసి మహిళా, పహిల్వాన్ పురం జనరల్, రెడ్లరేపాక బిసి మహిళా, పులిగిల్ల జనరల్ మహిళా,ఎం తుర్కపెల్లి బిసి మహిళా, వెల్వర్తి బిసి జనరల్, చిత్తాపురం ఎస్సీ జనరల్, ఆరూర్ జనరల్, వేములకొండ ఎస్సీ మహిళా, దుప్పెల్లి బీసీ జనరల్ గా సర్పంచులు 37 గ్రామాలకు గాను అక్కంపేల్లి జనరల్, ఆరూర్ ఎస్సీ జనరల్, చిత్తాపురం ఎస్సీ మహిళా, దాసిరెడ్డిగూడెం ఎస్సీ జనరల్, దుప్పెల్లి జనరల్, ఏదుళ్లగూడెం బిసి జనరల్, గోకారం జనరల్, గోల్నేపెల్లి బిసి మహిళా, గోపరాజుపేల్లి ఎస్సీ జనరల్, గురునాడపెల్లి బిసి జనరల్, జాలుకాల్వ బిసి మహిళా, జంగారెడ్డిపల్లి జనరల్, కాంచీనపెల్లి జనరల్, కూర్చిపెల్లి బిసి జనరల్, లింగరాజుపేల్లి జనరల్, లోతుకుంట జనరల్, ఎం తుర్కపెల్లి బిసి జనరల్, మాందాపురం బిసి మహిళా, మొగిలిపాక బిసి జనరల్, ముద్దాపురం జనరల్ మహిళా, నాగారం బిసి జనరల్, నరసాయగూడెం జనరల్ మహిళా, నరసాపురం బిసి మహిళా, నాతాళ్లగూడెం జనరల్ మహిళా, నెమిలకాల్వ ఎస్సీ మహిళా, పహిల్వాన్ పురం బిసి మహిళా, ప్రొద్దటూరు ఎస్సీ జనరల్, పులిగిల్ల ఎస్సీ మహిళా, రెడ్లరేపాక బిసి జనరల్, సంగె%శీ% బిసి మహిళా, సుంకిశాల జనరల్ మహిళా, టేకులసోమారం బిసి మహిళా, వలిగొండ జనరల్, వర్కట్పెల్లి బిసి మహిళా, వెల్వర్తి జనరల్ మహిళా, వేములకొండ బిసి జనరల్, వెంకటాపురం జనరల్ మహిళా ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి పాటు పడతాం.. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి

### వీధిలైట్లు పంపిణీ చేసిన బండ రామారం గ్రామస్తులు

తుంగతుర్తి, సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి):

పుట్టి పెరిగిన తమ గ్రామా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బండ రామారావు మాజీ ఎంపీటీసీ రేగటి రవి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగటి



రవి, రేగటి వెంకటేష్, రేగటి రామకృష్ణ, రేగటి నాగరాజు ల సహకారంతో మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో వీధిలైట్లు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మేము పుట్టి పెరిగిన గ్రామ అభివృద్ధికి ఎంతో కొంత తనవంతుగా కృషి చేయాలనే లక్ష్యంతో గ్రామస్తుల సహకారంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక వసతులు లక్ష్యంగా పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వీధిలైట్లు పంపిణీ చేసిన నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)

పోంచర్ల నగరం (హుజూర్ నగర్) పట్టణంలోని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ఆధ్వర్యంలో మల్లన్న నగర్ సీతారాం బస్తీ కాలనీలో
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం
శతాబ్ది ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారణాసి కిశోర్ మాట్లాడుతూ దేశ సేవలో



ఆర్ఎస్ఎస్ ఎప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటుకు కాకుండా ఆర్ఎస్ఎస్ లోచేరి దేశ సేవలో నిమగ్నం కావాలన్నారు. ఆర్ఎస్ఎస్ భాగంలో ఉండే పంచ పరివర్తన్ లో ఉండే ఐదు విషయాలను వివరించడం జరిగింది. ఆర్ఎస్ఎస్ ఒక వ్యక్తికి కాకుండా కాషాయ ధ్వజానికి పూజ చేయడం జరుగుతుందని ఇది ఒక ఆర్ఎస్ఎస్ లోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర్ కార్యవాహ సముద్రాల సంతోష్ కుమార్,సహ కార్యవాహ రాపోలు నాగ ప్రవీణ్, నగర శారీరక ప్రముఖ్ చిన్నపల్లి నరసింహ,సూర్యాపేట జిల్లా రహదారి ప్రముఖ్ ఇందిరాల రాంబాబు, నగర ధర్మజాగరన ప్రముఖ్ గొట్టెకిరణ్,శాఖ కార్యవాహ జక్కుల శ్రీకాంత్, బస్తీ ప్రముఖ్ చెక్కల అంజి కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ దేవి నవరాత్రులలో మహా అన్నదానం.

కోదాడ టౌన్ ,సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో అంబేద్కర్ కాలనీలో ఉన్న లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి ఆలయం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో 8వ రోజు కావడంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, కోదాడ మాజీ సర్పంచ్ పార సీతయ్య, సింగిల్ విండో చైర్మన్ తోట జ్యోతి శ్రీను మరియు రత్తయ్య, నెమ్మది దేవమని పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఏడు సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అలాగే ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాల లక్ష్మి అవతారాలతో దర్శనమిస్తున్నారని ఈ క్రమంలో ఈరోజు చండీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. కోదాడలో ఎక్కడ లేని విధంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి ఆలయం నిర్మాణంలో అంబేద్కర్ కాలనిలో మాత్రమే ఉన్నదని ఈ ఆలయానికి దాతలు ఎవరైనా ఉంటే ఆలయ నిర్మాణానికి సహకరించగలరని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

## నవ్వుల జల్లు వేణుమాధవ్ జయంతి వేడుకలు

కోదాడ టౌన్,సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):

కోదాడలోని “తెర” సాంస్కృతిక కళామండలి ఆధ్వర్యంలో నవ్వులరేడు, సినీ హాస్యనటులు, నంది అవార్డు గ్రహీత వేణుమాధవ్ జయంతి వేడుకలను “తెర” కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. “తెర” సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తన చేష్టల ద్వారా, హావభావాల చేత హాస్యాన్ని పలికిస్తూ విద్యార్థి దశ నుండే అనేక ప్రదర్శనలు ఇచ్చి అందరినీ రంజింపజేశారు. రంగస్థలంపై, అలాగే సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. తన మిమిక్రీ కళ చేత రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల ప్రదర్శనలు ఇచ్చి కళాప్రేయుల చేత శభాష్ అనిపించుకున్నారు. ముఖ్యంగా సింహాద్రి, లక్ష్మి, దిల్, చత్రపతి, తొలిప్రేమ, లాహిరి లాహిరి లాహిరిలో, సింహ లాంటి సినిమాలో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ నటన ద్వారా సజీవంగా ఎప్పటికీ ఉంటారు. “తెర” సాంస్కృతిక కళామండలి గౌరవ సలహాదారులు పార సీతయ్య మాట్లాడుతూ... వేణుమాధవ్ కోదాడలో అందరివాడుగా కలిసి ఉండే వారని, సినిమా రంగంలో ఎంత బిజీగా ఉ




న్నప్పటికీ కోదాడని మరచిపోలేదని, రాష్ట్రంలో వరదలు వచ్చినప్పుడు కోదాడలో వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి ఆనాటి ముఖ్యమంత్రి రోశయ్య గారికి అందించామని, కార్గిల్ అమరుల కోసం నిధి సేకరించారని, కోదాడలో పచ్చదనం, పరిశుభ్రత, హరితహారం లాంటి సాంఘిక సేవా కార్యక్రమాలలో పాల్గొని యువతను చైతన్యపరిచారని, ఎంత అలసిపోయినప్పటికీ వేణుమాధవ్ హాస్య సన్నివేశాలు చూస్తే ఊరట కలుగుతుందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మీరా, షేక్ పీర్ సాహెబ్, పాలూరి సత్యనారాయణ, కంచుకొమ్ముల శంకర్, గార్లపాటి వీరారెడ్డి, గుండెల సూర్యనారాయణ యాదవ్, షేక్ యాకూబ్, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, బుడిగం నరేష్, పెద్దినేని రామారావు, కోలా శ్రీనివాసరావు, దర్శకులు తిరూప్, మచ్చ ఉపేందర్,కందిబండ ఉపేందర్ రావు, ప్రభాకర్ రావు,సతీష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ మంగళ గౌరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

### వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

కోదాడ టౌన్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో, నయా నగర్, జ్యోతి అపార్ట్మెంట్ వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున



తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ మంగళ గౌరీ దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, నయా నగర్ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి లు బురద రాజకీయాలు మానుకోవాలి...!

### అన్ని పక్షాల ఆమోదం తోనే బి సి రిజర్వేషన్లు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):

వరదలు పోటెత్తుతున్న ఆపత్కాలంలో బిఆర్ఎస్, బిజెపి లు బురద రాజకీయాలు





మానుకోవాలని హితవు పలికారు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఆదివారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి మాట్లాడుతూ పదేళ్లపాటు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ ఎలాంటి అవగాహన లేకుండా జాగ్రత్తలు పాటించకుండా
మూసీగేట్లు ఎత్తామని ప్రభుత్వంపై అబాండం వేయటం ఆయన విజ్ఞతకు, అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ప్రవాహం పోటెత్తిన సందర్భంలో ప్రజలను అప్రమత్తం చేసి, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజలను తరలించిన తర్వాతనే గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. ఊహించని వరదతో ఆర్టీసీ బస్టాండ్ నీటి ప్రవాహంలో మునిగినప్పటికీ యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టామని, పరిస్థితినిచక్కదిద్దామన్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయంగా బస్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. క్లౌడ్ బరస్టులు జరుగుతూ కనివిని ఎరుగని వరద ప్రవాహం వస్తున్న ఆపత్కాలంలో తప్పుడు ప్రకటనలతో ప్రజలను ఆందోళనకు గురి చేయటం పద్ధతి కాదన్నారు. ఆపత్కాలంలో రాజకీయాలు మానుకొని ప్రజల క్షేమం కోసం ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు అందజేయాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లపై మాట్లాడుతూ ఎవరికెంతో వారికి అంత రాహుల్ గాంధీ నినాదంతో అన్ని పక్షాల ఆమోదంతో రిజర్వేషన్లు అమలు చేస్తున్నామన్నారు. 42 శాతంబిసి రిజర్వేషన్లకు అన్ని పక్షాల మద్దతు ఉందని స్పష్టం చేశారు. ఇందులో ఏ ఒక్కరికి ప్రయోజనం లేదన్నారు. దీనివలన గతంలో రిజర్వేషన్ల లబ్ధి పొందిన ఎస్సీ ఎస్టీ లకు ఇలాంటి ఇబ్బంది లేదన్నారు. దీనిపై కొందరు కేసులు వేసినప్పటికీ, కోర్టుల తమకు గౌరవం ఉందని, తీర్పును స్వాగతిస్తామన్నారు. కోర్టు నిర్ణయాన్ని అనుసరించి ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ను తనకి చేశారు. ఈ సందర్భంగా సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్టాండ్ సరైన సౌకర్యాలు లేక శిథిలావస్థకు చేరిందని స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆయన దృష్టికి తీసుకుపోవడంతో, వెంటనే చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, మెహబూబ్ అలీ,డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, బెజ్జం సాయి, ధనవత్ సిద్ధు, తలకొప్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్డర్స్ రిక్రియేషన్ క్లబ్ సొసైటీ పాలకవర్గ సమావేశం

కోదాడ టౌన్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలో గల ఎల్డర్స్ రిక్రియేషన్ క్లబ్ సొసైటీ కార్యవర్గ సమావేశం అధ్యక్షులు ఏటుకూరి రామారావు అధ్యక్షతన ఆదివారం ఆడిటోరియం ఆవరణలో జరిగింది. ఈ సమావేశంలో 2024- 25 కాలానికి గాను ఆడిటోరియం, కళ్యాణ మండపం కు



సంబంధించిన జమా ఖర్చుల వివరాలును పరిశీలించి, షటిల్ కోర్టులో నూతన లైటింగ్ విధానం ఏర్పాటు చేయుటకు గాను సభ్యులందరి ఏకాభిప్రాయంతో ఆమోదించడం జరిగింది. ఇటీవల మృతి చెందిన క్లబ్ కోర్ కమిటీ సభ్యులు శాఖమూడి నరసింహారావు సభ్యత్వాన్ని వారి కుమారుడు విజయ్ కు కమిటీ సభ్యత్వం ఇచ్చేందుకు తీర్మానించడం జరిగింది. 19-10-2025 ఆదివారం నాడు ఎల్డర్స్ రిక్రియేషన్ క్లబ్ జనరల్ బాడీ మరియు కోర్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయుటకు తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా క్లబ్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు సొసైటీ తరఫున సన్మానించడానికి తీర్మానించినారు. ఈ సమావేశంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి చక్కర చిన్నపరెడ్డి, డాక్టర్ జాస్తి సుబ్బారావు, క్లబ్ ఉపాధ్యక్షులు ఆవుల రామారావు,రామినేని శ్రీనివాసరావు, పెదనాటి వెంకటేశ్వరరావు, తూమాటి సురేష్ రెడ్డి,ఇమ్మడి రమేష్, కోశాధికారి తోట రంగారావు, మహమ్మద్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చేతుల మీదుగా డి.ఎస్.పి నియామక పత్రం

హాలియా,సెప్టెంబర్28(ప్రజా జ్యోతి) మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన బుసిరెడ్డి శాంతన్ కుమార్ రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాలలో 30 వ ర్యాంక్ సాధించి డిఎస్పీగా ఎంపికయ్యాడని వారి తల్లి తండ్రులు బుసిరెడ్డి రవీందర్ రెడ్డి గీత తెలిపారు. ఈ సందర్భంగా తండ్రి మాట్లాడుతూ డిఎస్పీగా ఎన్నికవ్వడం చాలా ఆనందంగా ఉందని ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు గౌతమ్ మోడల్ స్కూల్



ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు శ్రీ చైతన్య స్కూల్ 98 శాతం ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కాలేజ్ 99 శాతం హైదరాబాదులో బీటెక్ ఎన్ ఐ టి 88 శాతం మార్కులు సాధించి సూరత్ (గుజరాత్) లో పూర్తి చేసాడని తెలిపారు. 2020 బీటెక్ పూర్తి చేసి ఒక సంవత్సరం ఢిల్లీలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ తీసుకుంటూ ప్రిపేర్ అయ్యి డీఎస్పీగా ఎన్నిక కావడం శనివారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందు కున్నాడని తెలిపారు. వీరి తండ్రి బుసిరెడ్డి రవీందర్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాచకొండ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డీఎస్పీగా ఎన్నికవ్వడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు,గ్రామవాసులు, బంధువులు,స్నేహితులు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## పండుగ వేళ మాంస ప్రియులకు ఝలక్

### 2 న మద్యం మాంసం దుకాణాలు బంద్ హాలియా మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు

హాలియా,సెప్టెంబర్28(ప్రజా జ్యోతి) :

పండుగ ఏదైనా తెలంగాణలో అనేకమంది మద్యం మాంసం ముట్టని అలవాటు ఉండదు.కానీ... ఈసారి దసరా పండుగ రోజు మద్యం మాంసం లభించే పరిస్థితి కనబడట్లేదు. ఎందుకంటే అక్టోబర్ 2న విజయదశమితో పాటు గాంధీ జయంతి కూడా వచ్చింది. గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రంలో మద్యం మాంసం అమ్మకాలు నిషేధం ఉంది. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి మాట్లాడుతూ పండుగ రోజు మద్యం మాంసం బంద్ చేయాలని



దుకాణా దారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. తమ ఆదేశాలు ధిక్కరించి అమ్మకాలు జరిపినట్లయితే 2019 యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

కోదాడ టౌన్,సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):

పట్టణంలోని ఎంఎస్ జూనియర్ కళాశాలలో 1998-2000 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ సిఇసి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆది వారం స్థానిక కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు .25 ఏళ్ల తర్వాత కలుసుకున్న చిన్ననాటి



స్నేహితులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు .చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాటి అధ్యాపకులను ఘనంగా సన్మానించుకుని ఆనందంగా గడిపారు .ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, విద్యార్థులు కొట్టే సైదులు , ఇర్ల భూపతి రెడ్డి ,ప్రదీప్ ,వీరభద్రం, శ్రీహరి ,కళ్యాణ్ చక్రవర్తి ,సురేందర్ రెడ్డి , వాసవి,తదితరులు ఉన్నారు.

# తంగేడు లేదమ్మా.. ఉయ్యాలో బతుకమ్మలన్నీ.. బంతిపూలతోనే ఉయ్యాలో

- వీళ్ళని సాగు భూములు వెంచర్లుగా మారడంతో తంగేడు గునుగు పూలు కనుమరుగు
- గ్రైనేట్ కార్వీలు, గుట్టల పైన క్రషర్‌తో పూల మొక్కలు - శాత్రానికి రెండు, మూడు తంగేడు రామ్మోహన్ సరి
- సీతజడ, బీర, కట్ల పువ్వులు తక్కువే - పసుపు, ఆరెంజ్ కలర్ బంతిపూల వరుసతో బతుకమ్మలు పేరిస్తున్న మహిళలు




**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27 (ప్రజా జ్యోతి)** ఒకప్పుడు తంగేడు, గునుగు పువ్వులతో పేరు ఇచ్చేది గుర్తొచ్చేది. కానీ ఇప్పుడు చేల్లల్లో, చిలకల్లో, విట్టల్లో తంగేడు, గునుగు, పూలు కరువై ఏ ఆడబిడ్డ చేతిలో చూసిన బంతి పువ్వులు, కాగిత పూల బతుకమ్మలే దర్శనమిస్తున్నాయి. మహిళలు ఏదో శాస్త్రానికి రెండు మూడు బొమ్మలు బతుకమ్మలో పేర్చి ఆ లోటును తీర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. కొందరికి అవి కూడా దొరకడం లేదు ఒకప్పుడు గుట్టలపై పోతే ఎక్కడ చూసినా తంగేడు గునుగు పువ్వులే కనిపించేది. బతుకమ్మ పండుగ వచ్చిందంటే చేతిలో సంచి పట్టుకుని తంగేడు గునుగు పూలు తీసుకొచ్చేవారు. కానీ దశాబ్దన్నర కాలం గా లక్షలాది లక్షలాది ఎకరాల బీడు భూములు సాగులోకి రావడంతో గ్రైనేడ్ బండల కోసం గుట్టలను కొల్లగొట్టడం సాగు భూములను చదును చేసి రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారుస్తుండడంతో తంగేడు, గునుగు మొక్కలు ఎక్కడ చూద్దామని కనిపించడం లేదు. తెలంగాణ ఆస్తిత్వంలో తనకంటూ ప్రత్యేక స్థానం కలిగి.. రాష్ట్ర పువ్వుగా అధికారికంగా గుర్తు పొందిన తంగేడు పూలు కనుమరుగైపోతున్నాయి. దీంతో బతుకమ్మ పేర్చి ఎందుకు ఎక్కడైనా తంగేడు పూలు దొరికితే బంగారంలా కళ్ళకు అద్దుకొని అపురూపంగా తీసుకునే పరిస్థితి వచ్చింది.

**తంగేళ్లు కనుమరుగు**

తెలంగాణలో ఎంతటి వర్ష బావ పరిస్థితులు ఎదురైనా. తక్కువ నీటితో జీవించే మొక్క తంగేడు వీడు భూముల్లో ఎక్కువగా తంగేడు మొక్కలే కనిపించేది గతంలో ఫస్ట్ సంపద ఎక్కువగా ఉన్నప్పుడు రైతులు వాటి నేత కోసం కొంత భూమిని వీడుగా వదిలేవారు అలాగే మక్కా జొన్న కంది పల్లి పెసర లాంటి పంటలు ఎక్కువగా సాగు చేసేవాళ్ళు వర్షాకాలం ఈ చీరల్లో చిలుకలు గులుగు విరివిగా పెరిగేది చిత్తర మాస నాటికి చలికాలంతో అలరించేవి కానీ కొన్నేళ్లుగా సాగునీటి లభ్యత పెరిగాక అన్నదాతలు ఆరుతడి పంటలు తగ్గించారు. వరి, పత్తి లాంటి పంటలను లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది 55 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా 60 లక్షల ఎకరాల్లో పత్తి సాగయినట్లు అంచనా. కొన్ని నీళ్లు గా ఇదే ట్రెండు కొనసాగుతున్నది. దీంతో ఆరుతడి పంటలు వీళ్ళతోపాటు తంగేళ్లు, గునుగు పూలు కనుమరుగైపోయాయి. పత్తి కూరగాయల తోటల్లో విచ్చలవిడిగా పురుగుల మందులు. కూలీల కొరతతో కలుపు నివారణ మందులు పిచికారి చేయడంతో గునుగు సీత జడ ఇతర గడ్డి జాతి పూలు కూడా అంతరించిపోతున్నాయి. రాష్ట్రంలో ప్రధాన పట్టణాలు మండలాలలో నాలుగైదు కిలోమీటర్ల వరకు వందలాది ఎకరాలలో గెలుస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్లతోను తంగేడు పూలు కానరాకుండా పోతున్నాయి. గడచిన పదేళ్లలో సుమారు 18 లక్షల ఎకరాల భూములు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారాయని అంచనా. వెంచర్ల ఏర్పాటు కోసం వ్యవసాయ భూముల్లో ట్రాక్టర్ బ్లేడు వేసి చదును చేయడం ఈ భూముల్లోని తంగేళ్లను వేళ్ళతో సహా పెలికించి వేయడంతో మళ్లీ మొలవడం లేదు.

**మార్కెట్లో బతుకమ్మ పూలకు ఫుల్ డిమాండ్**

తంగేడు గునుగు పూల కొరత తీవ్రంగా ఉండడంతో మార్కెట్లో ఈ పూలకు డిమాండ్ పెరిగింది అసలు తంగేడు బదులు అడవి తంగేడు పూల( ఈ చెట్టు ఆకు పూలు పెద్ద సైజులో ఉంటాయి) ను అమ్ముతున్నారు. బతుకమ్మలో ఒక వరసకు కూడా సరిపోనికట్ల తంగేడు గునుగు పువ్వులను 100 నుండి 200 వరకు విక్రయిస్తున్నారు. వీటితోపాటు సీత జడ (పట్టు కుచ్చులు) పువ్వులు కట్ల పువ్వు, టేకు పువ్వులు బీర పువ్వులు గులాబి పువ్వులు, చామంతులు కనకాంబరాలు గోరింక పూలు గన్నేరు పూలు అర కొరకగానే దొరుకుతున్నాయి. తోటల్లో సాగు చేసి పెంచడం వల్ల బంతిపూలు మాత్రమే విరివిగా లభిస్తున్నాయి వీటిని కిలోకి 100 నుండి 200 వరకు అమ్ముతున్నారు క్వాంటిటీ ఎక్కువగా రావడంతో అందరి బతుకమ్మలు ఎల్లో ఆరెంజ్ కలర్ బంతిపూలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పైన చామంతి, సీత జడ, గొలుగు పూలు పెట్టి పేలిస్తున్నారు. మరికొన్నిండ్లు పోతే తంగేడు పూలు లేని బతుకమ్మను చేసుకోవస్తుందేమో అని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మహాచండి దేవిగా అమ్మవారు



**సదాశివనగర్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామ%శీ%లో దేవి శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారిని మహాచండీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల ధారణ స్వాములు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. సాయంత్రం మండపం వద్ద పెద్దఎత్తున యువతి, యువకులు దాండియా, కోలాలు ఆడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు రాజేందర్ నాథ్ సేవలు అభినందనీయం

- మాజీ జడ్పిటిసిల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఎన్ యు జే (ఇండియా )ఉపాధ్యక్షులు వి. రాజేందర్ నాథ్ 41ఏళ్ళు పాత్రికేయ వృత్తితో పాటు జర్నలిస్ట్ సంఘం ప్రతినిధిగా జాతీయ స్థాయికి ఎదిగి సేవలు అందించడం అభినందనీయమని జడ్పిటీసీల తెలంగాణ రాష్ట్ర ఫోరమ్ మాజీ ప్రధాన కార్యదర్శి, నాగిరెడ్డిపేట మండల బి ఆర్ ఎస్ నేత మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం సీనియర్ పాత్రికేయుడు రాజేందర్ నాథ్ అందిస్తున్న సేవలకు ప్రముఖులతో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి చేరుకోవడం ఆయన నీతి నిజాయితీకి నిదర్శన%శీ% అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై యిప్పటికి 3 సార్లు గవర్నర్ లను, కేంద్రమంత్రికి కలిసి వినతులు ఇచ్చారన్నారు. అనంతరం ఎల్లారెడ్డి ఎస్ టీ ఓ పరిధిలోని పెన్షనర్స్ ఫోరమ్ అసోసియేటెడ్ అధ్యక్షుడు గడ్డం బాల్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో నక్సలైట్లు పోలీసులను, అటవీ శాఖ సిబ్బందిని కిడ్నాప్ చేసిన సమయంలో నక్సలైట్లతో ప్రభుత్వం చర్చలకు పంపిన టీం లో సభ్యునిగా ఉండి ప్రశంసలు పొందా రన్నారు. ఉగాది పురస్కారాల్లో రాష్ట్ర స్థాయిలో తమిళనాడు గవర్నర్ గా రోషయ్య వున్నా సమయంలో ఆ యన చేతుల మీదుగా ఉ త్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్నరన్నారు. కేంద్ర ప్రభుత్వ దేశ స్థాయిలో తమిళనాడు, కర్ణాటక అణువిద్యుత్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ కి ఎంపికైన వారిలో ఒకరని అన్నారు. ఇటీవల తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన విషయాన్ని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నామ శ్రీనివాస్ రావు, ప్రముఖ వ్యాపారాలు పద్మ చంద్ర శేఖర్, బాల్ రాజ్ తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నామశ్రీనివాస్, మాజీ రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాల్ రెడ్డి, వ్యాపారులు బాల్రాజ్, పద్మ శేఖర్ వున్నారు.

## లేండి వాగుకు వరద నీరు

- పెద్ద టాక్లి సిర్పూర్ గ్రామానికి నిలిచిపోయిన రాకపోకలు



**మద్నూర్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి** డోంగ్లి తాసిల్దార్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున లేండినది మరియు నిజాంసాగర్ కెనాల్ ప్రాజెక్టు భారీగా నీరు వదిలినందున నీరు చిన్న టాక్లి నుండి పెద్ద టాకి వెళ్లే లోతట్టు ప్రాంతంలో నీరు భారీగా ప్రవహిస్తున్నందున రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడం జరిగింది. రాకపోకల విషయంలో ప్రజలకు తగు సూచనలు చేస్తూ నీటి ప్రవాహాన్ని పర్యవేక్షించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా మరియు లింబూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**రామారెడ్డి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గిద్ద గ్రామానికి చెందిన పాత సరస్వతి భర్త శివరాజం లకి సీఎం రిలీఫ్ ఫండ్ 35 వేల చెక్కును మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన ఉండి మా కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## రేణుకా ఎల్లమ్మ దేవి మాత మందిర పునర్నిర్మాణానికి కృషి చేస్తా





రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి
- మహిళల చైతన్యం
- పది, పది రూపాయలు పోగుచేసిన వైనం
- మహిళలను అభినందించిన ఎమ్మెల్యే

**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 28** ఇందల్వాయి మండల కేంద్రంలోని తిర్మాన్ పల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి దేవాలయం గత 60 సంవత్సరాల క్రితం నిర్మించింది కావడంతో శిథిలవస్తా పరిస్థితుల్లో ఉన్నందున స్థానిక నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి మాత మందిరం వద్దకు చేరుకొని పునర్నిర్మాణానికి పూజలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా, ఎమ్మెల్యే నిధుల నుండి గుడి పునర్నిర్మాణానికి నిధులు దశలవారీగా మంజూరు చేసేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గుడి ముందర ఉన్న కాల్వను సిసి ద్వారా మరమ్మత్తులు చేయాలని కోరగా సీడిపి పండు నుండి లేదా,ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి కానీ నిధులు మంజూరు చేసి అట్టి కాల్వపనులను సీసీతో పూర్తి చేయించేలా కృషి చేస్తానని తెలిపారు.గౌడ కులస్తులు ఐక్యమైత్యంతో గుడి పునర్నిర్మాణం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి మాత వద్ద వారం వారంలో రెండు మూడు రోజులు పండగ వాతావరణం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ఎల్లమ్మ తల్లికి పండగలు నిర్వహించడంతో భక్తుల రద్దీ క్రమం క్రమం పెరుగుతూ వస్తుందని తెలిపారు. దీంతో భక్తులు ఎల్లమ్మ దేవి వద్ద పండగను జరుపుకోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఎమ్మెల్యేకు వివరించారు.దీంతో గౌడ నాయకులను,కులాస్తులను మహిళలను అభినందించారు. గుడి శిథిలవస్థకు చేరుకోవడం భక్తులకు ఇబ్బందికరంగా, ప్రమాదకరంగా మారడంతో గౌడ సంఘం నాయకులు కులాస్తులు మహిళలు ఏకమై శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి మాత మందిరాన్ని పునర్నిర్మాణం చేయాలని పట్టుదలతో మహిళలు ప్రతినెల పది పది రూపాయల చొప్పున పోగుచేసి ఆలయ పునర్నిర్మానాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఆలయ నిర్మాణం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గ్రామ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ చింతల కిషన్,మాజీ ఎంపీపీ ఉమ్మడి గోపి,లక్ష్మి, తిర్మాన్ పల్లి గౌడ సంఘం అధ్యక్షులు రాజనర్సగౌడ్. పడాల శంకర్ గౌడ్. ఏజీ గౌడ్. శ్రీనివాస్ గౌడ్. ఏ పెద్ద గంగ గౌడ్ . చిన్న గంగా గౌడ్. లింగా గౌడ్. నారా గౌడ్. అంజా గౌడ్. నరేష్ గౌడ్. ఎస్ ప్రవీణ్ గౌడ్. జంగిలి లక్ష్మి. మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగదంబ మాతకు ముక్కుపుడక సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

- మంచిప రిజర్వాయర్ పాత డిజన్ ప్రకారము త్వరలో జీవో - బిజెపి, బిఆర్ఎస్, బీసీ రిజర్వేచర్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి
- కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించాలి - నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 28 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి దంపతులు ఆదివారం రోజు డిచ్పల్లి మండలం సాంపల్లి తాండాలోని జగదంబ మాత, సేవాలాల్ మహారాజ్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో సాంపల్లి తండావాసులు సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిస్తే జగదంబ మాతకు ముక్కుపుడక, ఒడిబియ్యం సమర్పిస్తామని మొక్కుకోగా, ఆ మొక్కును ఎమ్మెల్యే దంపతులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాంపల్లి తండాకు కావాల్సిన నిధులు కేటాయిస్తానని, ఇప్పటికే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం దశలో ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రహరీగోడ, మహిళా సంఘాల భవనం, అంగన్వాడి భవనం నిర్మాణం కోసం కృషి చేస్తున్నానని హామీ ఇచ్చారు.మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, పంట రుణ మాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందని వివరించారు. మంచిప రిజర్వాయర్ పాత డిజైన్ ప్రకారమే జీవో త్వరలో వస్తుందని తెలిపారు.బిజెపి, బిఆర్ఎస్ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని విమర్శిస్తూ, స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42%, ఎస్టీలకు 10%, ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి వినోదిని రెడ్డి, మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కంచెటి గంగాధర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఇన్విటేషన్ టోర్నమెంట్‌లో కమ్మర్‌పల్లి జట్టు ప్రథమ బహుమతి



**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 28,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ లో శనివారం రోజున జరిగిన మూడు జిల్లాల ఇన్విటేషన్ టోర్నమెంట్ లో మొదటి స్థానం ను కమ్మర్ పల్లి జట్టు కైవసం చేసుకొంది.8000ప్రైజ్ మనీ గెల్చుకున్నారు, ఈ జట్టు లో మహేష్, భూమేష్, విల్సన్, ప్రణీత్, అరుణ్, సతీష్,శేషు, కోచ్ గా చైతన్య వ్య వహరించారు వీరిని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంకెట్ రవి అభినందించడం జరిగింది.

## మేడిపల్లిలో చిరుత దాడితో గొర్రె బలి

- భయాందోళనలో పరిసరాల గ్రామ ప్రజలు



**గాంధారి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామ శివారులో ఆదివారం ఉదయం ఘోర ఘటన చోటుచేసుకుంది. స్థానిక రైతు కుర్మా సంతోష్‌కు చెందిన గొర్రెల మందపై చిరుతపులి దాడి చేసింది. ఈ దాడిలో ఒక గొర్రె మృతి చెందింది.ఈ విషయాన్ని గమనించిన గ్రామస్థులు వెంటనే అక్కడికి చేరుకుని, అటవీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎండీ అక్బర్, జి.సాయిలు, మల్లేష్ తదితరులు అక్కడ పాల్గొన్నారు. చిరుత పులి గ్రామ పరిసరాల్లో తిరుగుతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### బతుకమ్మ సంబరాలకు
## స్థలాన్ని చదును చేయిస్తున్న గ్రామ యువత



**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 28,** మాతృత్వం, ప్రకృతితో మమేకమయ్యే పండగ బతుకమ్మ ఆడపడుచులకు ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగని గ్రామ యువకులు అన్నారు. ఆదివారం వరిగుంతం గ్రామంలో యువత ఆధ్వర్యంలో డస్ట్ పోసి డోజర్ తో గుంతలను పూడ్చి చదును చేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఇది కేవలం పూల పండుగే కాదని జీవన సౌందర్యానికి ప్రతీక అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అందువలన మా గ్రామ ఆడపడుచులకు బతుకమ్మ ఆడుకోవడానికి ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో మా సొంత నిధులతో హనుమండ్ల గుడి ముందు ఏర్పడిన గుంతల స్థలాన్ని డస్ట్ చదును చేస్తున్నామని గ్రామ యువకులు తెలిపారు. సాజిత్ ఖాన్, శ్రీకాంత్ గౌడ్, పెద్ద ప్రభాకర్, కాపర్తి బిక్షపతి, బిక్షపతి గౌడ్, సామెల్, తదితరులు ఉన్నారు.

### దసరా దీపావళికి ప్రత్యేక బస్సులు
## అందుబాటులో ఉన్నాయి: మేనేజర్ మల్లేశం



**కల్హే ర్. 28.సెప్టెంబర్. ప్రజా జ్యోతి.** ప్రతి దర్శనానికి ముందు వరుసలో నా ఆర్టీసీ ఉందని నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు ఈరోజు అమ్మలను కన్నా జగదాంబ బోరంచ అమ్మ వారిని సందేశం జరిగిందని బతుకమ్మ పండుగ దసరా పండగ శుభాకాంక్షలు డిపో మేనేజర్ మల్లేశం . ఈరోజు డిపో మేనేజర్ మార్కెటింగ్ ఇంచార్జ్ పాండు కంట్రోలర్ రాములు కంట్రోలర్ స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి బోరంచ అమ్మవారిని దర్శించుకోవడం జరిగినది అమ్మవారిని ప్రజలందరూ సుఖక్షితంగా ప్రజలందరూ సుభిక్షందసుభిక్షంద సుభిక్షితంగా ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగినది నారాయణఖేడ్ డిపో అభివృద్ధి చెంది లాభాల్లో బాటలు రావాలని ఉద్యోగులందరూ ఆర్థికంగా మా ఉద్యోగులందరూ సుఖంగా ఉండాలని డిపో మేనేజర్ మల్లేశం సార్ అమ్మవారిని కోరుకోవడం జరిగింది ఇంకా పెద్ద ఎత్తున డిపో అభివృద్ధి చెందాలని మన స్థానిక ఎమ్మెల్యే పట్టణంలో సంజీవరెడ్డి. కోరుకున్నారు. మార్కెటింగ్ ఇంచార్జ్.పాండు భోజి రెడ్డి. లోకేష్ రెడ్డి. దీపక్ రెడ్డి బె ల్లాపురం రమేష్ దండు సిద్ధప్ప తదితరులు పాల్గొని అమ్మవారి సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది.

### మహా చండీ దేవీ
## అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

– పూజలో పాల్గొన్న శేరి బామారెడ్డి కుటుంబ సభ్యులు





**అందోలు, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి):** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కన్సాన్ పల్లి దుర్గామాత ఆలయంలో కొలువైన అమ్మవారు ఆదివారం మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా శేరి బామారెడ్డి కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దంపతులు ఆనంద్ పూజారి ఆధ్వర్యంలో గణపతి పూజ, అభిషేకం జరిపించారు. అమ్మవారికి శ్రీకాంత్ రెడ్డి దంపతులు తెచ్చిన చీరను అలంకరించారు. పూజానంతరం భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించి, తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, వినోద్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అట్ల బతుకమ్మ వేడుకలు



**అల్లాదుర్గం సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబమైన బతుకమ్మ పండుగ సంబరాలు మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పండుగ పురస్కరించుకొని ప్రతి ఇంటింటి నుండి బతుకమ్మలను రంగురంగుల పూలతో అలంకరించి గ్రామంలోని వివిధ కూడలిలో , ఆలయాల వద్ద బతుకమ్మలను ఒకచోట పేర్చి సాంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సంతోషంగా పండుగను జరుపుకున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రసిద్ధ పురాతన వెంకటేశ్వరాలయంలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మమతా బ్రహ్మం, మాజీ ఎంపీపీ ఇందిరా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ ముందు వర్కర్ల ఆందోళన

– సమస్యలు పరిష్కరించేవరకు ఉద్యమిస్తాం



**మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 28** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వైజ్, కా%శీ%టినిజెంట్ వర్కర్ల జేఏసి ఆధ్వర్యంలో వర్కర్లు ఆదివారం మెదక్ లోని హాస్టల్ ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా డైలీ వేజెస్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు దొడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ 212 జీవో ను సవరించి 2014 నాటికి ఐదెండ్లు సర్వీస్ ఉన్న వారందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించేందుకు ట్రెజరీ లకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూ పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికులను పెం చాలన్నారు. పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం, ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. కార్మికులకు రూ 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని కోరారు. ఏండ్ల తరబడి అనేక సమస్యలతో సతమతమవుతున్నామని, వేంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం యూనియన్ ప్రధాన కార్యదర్శి జె. సునంద కోశాధికారి ఏ. మాధవి సలహాదారు నూనె శేఖర్ ఉపాధ్యక్షులు డి. సువర్ణ సభ్యులు భూలక్ష్మి,జ్యోతి, పెంటమ్మ,రజిత,కిషన్,సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి జెట్ ఇన్నోవేటివ్
## టీచర్ అవార్డుకు ఎంపికైన గిరిబాబు





**నంగునూరు సెప్టెంబరు 28 ప్రజాజ్యోతి** జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ అందించే రాష్ట్ర స్థాయి జెట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డుకు సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన దేవులపల్లి గిరిబాబు ఎంపికయ్యారు. సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురవన్నపేట ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుని (ఎస్జీటీ)గా పనిచేస్తున్న దేవులపల్లి గిరిబాబు సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్,డిగ్రీ చదివిన అనంతరం సురవరం ప్రతాపరెడ్డి(పూర్వ పొట్టి శ్రీరాములు) తెలుగు విద్యాలయం నుంచి థియేటర్ ఆర్ట్స్ లో పీజీ చేశారు. రంగ స్థలం, టీ వీ కళాకారుడిగా ప్రసిద్ధి చెందారు. పలు లఘు చిత్రాల్లో నటించారు. టీటీసీ చదివి ఎస్జీటీ ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. కళాకారుడిగా ప్రసిద్ధి చెందిన గిరిబాబు విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలను కళలను మేళవించి ఆకర్షణీయంగా బోధిస్తున్నారు. ఉత్తమ బోధనతో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. గిరిబాబు బోధన చేస్తున్న పాఠ్యాంశాల వీడియోలు యూట్యూబ్ లో విశేష ఆదరణ పొందాయి. ఈ వీడియోలను పరిశీలించిన హైదరాబాద్ లోని జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ గిరిబాబును జెట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు - 2025 కు ఎంపిక చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది ఉపాధ్యాయులను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. వీరికి ఈ నెల 29 వ తేదీన సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో ఈ పురస్కారాన్ని అందివ్వనున్నారు.

## గుండె జబ్బుల లక్షణాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

– క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి
– సమతుల్య జీవనశైలిని పాటించాలి
– మెడికేర్ రీచ్ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆనందరాజు



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** గుండె జబ్బుల లక్షణాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరు సమతుల్య జీవనశైలి పాటించాలని మెడికేర్ రిచ్ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆనందరాజు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ హృదయ దినోత్సవం ను ప్రతి సంవత్సర%శీ% సెప్టెంబర్ 29వ తేదీన జరుపుకుంటారని అన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం అనేది గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడానికి, గుండె సంరక్షణకు ప్రాముఖ్యత ఇవ్వడానికి ఉపయోగపడుతుందని అన్నారు. మన జీవనశైలిలో చిన్నపాటి మార్పులు చేసుకోవడం, ఆహారంపై శ్రద్ధ పెట్టడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, గుండె జబ్బుల లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండటం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా ముఖ్యమని, ఇందులో భాగంగా సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటివి చేయడంతో పాటు ఒత్తిడి నిర్వహణ చాలా ముఖ్యమన్నారు. ఒత్తిడిని తగ్గించుకోవడానికి ధ్యానం, యోగా వంటి పద్ధతులు పాటించాలని సూచించారు. ఇవన్నీ ఒకవైపు చేస్తూనే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.

## సబ్బండ వర్ణాల ఐక్యత సద్దుల బతుకమ్మ

– ప్రసిద్ధ చిత్రకారులు రుస్తుం



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** పండుగలు సమాజాలను కళావంతం చేస్తాయని, బతుకమ్మ పండుగ బంగారు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఆడపడుచుల ఆట పాటలతో సబ్బండ వర్ణాల ఐకమత్యాన్ని సహజీవన సౌందర్యాన్ని పెంపొందించి ప్రకృతి కి పెద్దపీట వేస్తుందని ప్రసిద్ధ చిత్రకారులు రుస్తుం అన్నారు.తెలంగాణ అస్తిత్వం ప్రపంచంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న ప్రకృతి పరువం 'బతుకమ్మ పండుగ ఫ్లవర్ ఫెస్టివల్' ప్రారంభాన్ని పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో "కలసిమెలసి అంతర్జాతీయ బతుకమ్మ" చిత్రాన్ని చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. రంగు రంగుల పువ్వల్లే కలసిమెలసి బతుకమ్మ, బతుకమ్మ మనబతుకు బతుకమ్మా, మన అస్తిత్వం బతుకమ్మ ఫ్లవర్ ఫెస్టువల్ అన్నార్తుల బాధలను వరద బాధితుల పరిస్థితి అధిగమించాలని అన్నారు. నిరుద్యోగ, అణచివేత బాధితుల బాధలు తొలగాలని, దేశ నలుమూలల శాంతిని సంతోషాలను సహజీవనాన్ని ఐకమత్యాన్ని కోరుకుంటుందని అన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**నంగునూరు సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని సిద్దన్నపేట గ్రామానికి చెందిన కొంకటి కనకయ్య కు నలుగురు కూతుర్లు ఉండగా రెండో కూతురు బాబియా గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఉదయం మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి మాజీమంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో దాన సంస్కారాలు నిమిత్తం ఐదువేల రూపాయలను మాజీ మంత్రి పంపించడంతో మృతురాలు కుటుంబానికి నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి బండి మల్లేశం సతీష్ రెడ్డి మల్లారెడ్డి లతోపాటు గ్రామస్తులు అందచేయడం జరిగింది.

## నిఫా జిలా స్థాయి అవార్డు అందుకున్న బండకాడి గణేష్

**తొగుట సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ అయిన నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ అండ్ యాక్టివిస్ట్ సిల్వర్ జూబ్లీ అవార్డు ఫంక్షన్ లో భాగంగా సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కవి గాయకులు, సామాజిక కార్యకర్త బండకాడి గణేష్ జిల్లా స్థాయి నిఫా అవార్డ్ ను సెంట్రల్ డిప్యూటీ హెూమ్ ఎఫైర్స్ మినిస్టర్ బండి సంజయ్ చేతులమీదుగా ఆదివారం కరీంనగర్ లో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గణేష్ మాట్లాడుతూ తనకు అవార్డు రావడానికి సహకరించిన నిఫా రాష్ట్ర అధ్యక్షులు కే. యాదవ రాజు, టీమ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, యువత చెడు వ్యసనాలకు బానిసై అనారోగ్యానికి గురైతూ భవిష్యత్తులో అమ్మ నాన్నలకు సమాజానికి పెనుబారంగా మారకుండా జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టిన నేలకు మంచి పేరు తెచ్చేలా మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని గొప్ప లక్ష్యాలను సాధించి సామాజిక దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా అవార్డ్ అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.



### కుళ్లిన స్థితిలో గుర్తు తెలియని
## మగ వ్యక్తి మృతుదేహం లభ్యం

– ఎస్సై మధుసూదన్ రెడ్డి





**కల్హే ర్. 28.సెప్టెంబర్.ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ పీస్ పరిధిలో నాగధర్ గ్రామ శివారు లో మొదలకుంట తండా దగ్గర పాత బ్రిడ్జి కింద వాటర్ లో మృతదేహం ఉన్నది, వయసు నడి ఈడి వయసు గల 40 ఇయర్స్ మధ్యలో ఉంటుంది,4 లేక 5 రోజుల క్రితం వాటర్ లో పడినట్టు ఉంది, ఎక్కడి నుంచో కొట్టుకొని వచ్చి వంతెన కింద కట్టేలకు తట్టుకున్నది,కుళ్లిపోయిన స్థితిలో ఉన్నది, మొఖము కనపడకుండా ఉబ్బి ఉంది, బట్టలు లేకుండా కుళ్లిపోయిన స్తితి లో ఉంది,ఎక్కడైనా మిస్సింగ్ కేసు నమోదు అయి ఉంటే లేదా ఎవరైన గుర్తు పడితే కింది నంబర్స్ కి సంప్రదించగలరు. సీపీ కల్హే ర్ -871265676కంట్రి.- 8712656734 కల్హే ర్ పీస్. - 8712661858.

### దేవి ఫ్రెండ్స్ యూత్
## ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు



**చిన్నకోడూరు సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక మర్రిచెట్టు వద్ద శ్రీ దేవి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి 10 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దుర్గమ్మ కు ఓడి బియ్యాన్ని అందించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొని సేవా కార్యక్రమాలను విజయవంతం చేశారు.గ్రామంలో ప్రతి సంవత్సరం భక్తుల కోసమే పూజలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భక్తులు చూపిస్తున్న విశ్వాసం మాకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని యూత్ సభ్యులు తెలిపారు.

## ప్రజలందరు సుభిక్షంగా ఉండాలి





**చిన్నకోడూరు సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ప్రముఖ వ్యాపారవేత్త సమాజసేవకుడు వంగ రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. నవరాత్రులలో భాగంగా మండల కేంద్రంతో పాటు పెద్దకోడూర్, గోనేపల్లి గ్రామాలలో దుర్గా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు డప్పు చప్పుళ్ళు,మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలకు తనను ప్రేమతో ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దుర్గమ్మ ఆశీస్సులతో పాడి పంటలు క్షేమంగా ఉండి రైతులందరూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఎవరికి ఏ కష్టమొచ్చినా అందుబాటులో ఉండి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసి తనవంతు బాధ్యత నిర్వహిస్తానన్నారు.

### క్రీడలు మానసిక
## ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి

బీఆర్ఎస్ యువజన నాయకులు నర్ర రాజేందర్

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 28: ప్రజాజ్యోతి** క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ద్రోదపడతాయి అని బిఆర్ఎస్ యువజన నాయకుడు నర్రా రాజేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ సర్పంచ్ గన్నమనేని మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ,శారీరక దృఢత్వం,జట్టు భావన పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.



## శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది... అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుంది

: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి) :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సాయి కృపా అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది... అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు ఎండీ.భాదర్ (షన్ను భాయ్), భూలక్ష్మణ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ (జన్మయం) బి ఆర్ ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు మరియు బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది కార్యకర్తలు ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరాజ్, కుమమ్మ, వెంకటేష్, రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవిధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సమస్య అభివృద్ధిలో తాము ముందు ఉంటానని హన్మంతన్న తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసే శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రులు

**దిల్సుఖ్ నగర్ దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి :** దేవీ శరన్నవరాత్రి కార్యక్రమాల్లో భాగంగా దిల్ సుఖ్ నగర్ శ్రీ కనకదుర్గ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని దసరా మహోత్సవాన్ని ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కనకదుర్గ అమ్మవారి గుడి ఫౌండర్ చైర్మన్ రాంచందర్ చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు మహేష్ గౌడ్,మధు సాగర్, కిరణ్, రామకృష్ణ, కిషన్, సంతోష్, శివ,ఆచార్య తదితరులు పాల్గొనడం జరిగింది..

## పారిశుద్ధ కార్మికులపై దాడి చేయడం హేయమైన చర్య.....

**- పర్యావరణ పరిరక్షకుడు రవీందర్ ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** దుండిగల్ మున్సిపల్ బాచుపల్లిలో శనివారం పారిశుద్ధ్య కార్మి కులపై దాడి జరగడం హేయమైన చర్య అని సామాజికవేత్త, పర్యావరణ పరిరక్షకుడు రవీందర్ ముదిరాజ్ అన్నారు. పారిశుద్ధ కార్మికుల దాడిపై అమెరికాలో ఉన్న రవీందర్ ముదిరాజ్ ఆదివారం ఓ ప్రకటనను విడుదల చేశారు. పారిశుద్ధ కార్మికులపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇక ముందు చెత్తను రోడ్డు పై వేసే వారికి గుణపాఠం రావాలి అంటే వారి ఫొటోలు తీసి, పోలీస్ స్టేషన్, లో, పెట్టి నట్లు, వార్డు ఆఫీస్, మున్సిపల్ ఆఫీస్, బహిరంగ ప్రదేశాల్లో లో పెట్టాలని దీని ద్వారా ప్రతి ఒక్కరికి భయం అనేది ఉంటుందని తెలిపారు. ఎండనక, వాననక నిత్యం కష్టపడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ కార్మికుల పట్ల గౌరవంగా ఉండాలని సూచించారు. పర్యావరణ ప్రేమికుడిగా, సామాజిక కార్యకర్త గా తాను నా వంతు కృషిగా కొన్ని సంవత్సరాల నుండి రోడ్డు పై చెత్త వేయరాదని మైక్ ద్వారా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ మణిద్వీప మహాశక్తి పీఠంలో మహా చండీగ అమ్మవారి దర్శనము



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి :** గాయత్రి నగర్ మీర్పేట్ పరిధిలో ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ దుర్గా మాత ఆలయములో నవరాత్రులలో ఉదయమే అమ్మవార్లకు అభిషేకము అనంతరము ప్రత్యేక అలంకరణలో భక్తులకు శ్రీ మహా చండీగా అలంకారములో దర్శనమిచ్చారు. వేద పండితుల ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్ల దర్శనము చేసుకోవాలి అన్నారు. రేపు సరస్వతి దేవిగా అలంకారములో దర్శనమివ్వను న్నారు అని అన్నారు.

# సాయిరాం కాలనీని అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

**ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన సాయిరాం కాలనీవాసులు**



**పరిగి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** సాయిరాం కాలనీలో సిసి రోడ్లు వేసి, వరద నీరు కాలనీలోకి రాకుండా చర్యలు చేపడుతానని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. పరిగి మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో గల సాయిరాం కాలనీలో 15 ఏళ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని కాలనీ అధ్యక్షులు కిషన్ నాయక్, పెద్దలు దుర్గాప్రసాద్, పోతే దార్ మదన్మోహన్ చారి తదితరులు సమస్యలను పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీలో గల సమస్యలను లికిత పూర్వకంగా రాసి ఎమ్మెల్యేకు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో అంతర్గత సిసి రోడ్లు లేక కంకర తేలి తీర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా అధ్వానంగా ఉందని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి వానాకాలంలో కొత్తచెరువు వరద నీటికి కాలనీలో సగానికి పైగా ఇండ్లు జలదిగ్బంధంలో ఉంటున్నాయన్నారు. వరద తగ్గేవరకు ఇళ్ల నుంచి బయటికి వెళ్లలేని దుస్థితిలో ఉంటున్నామని ఎమ్మెల్యేలతో మొర పెట్టుకున్నారు. కొత్తచెరువు నుంచి వచ్చే అలుగు కాలువను సీసీ తో ఎత్తు నిర్మించితే తప్ప కాలనీకి వరద ముప్పు తప్పదు అన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మీ వార్డ్ ఇన్చార్జి ఎజాస్ ఎప్పటికప్పుడు కాలనీ సమస్యను తమ దృష్టికి తీసుకు వస్తున్నారన్నారు. వెంటనే కాలనీలోని సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం అందజేత కార్యక్రమంలో సాయిరాం కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, ఠాగూర్, శ్రీనివాస్, పోతే దార్ బ్రహ్మం, బస్వరాజ్, రాఘవేందర్, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పాలన ప్రపంచానికే ఆదర్శం

**- పలు రంగాలలో సేవలందించిన వారికి ఘన సన్మానం - దేశ ప్రగతికి అందరూ భాగస్వాములవ్వాలి**
**- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్**





**తాండూరు సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :** భారత ప్రధాని నరేంద్ర మోడీ పలనా ప్రపంచ దేశాలకే ఆదర్శమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

ఆదివారం రోజు తాండూర్ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విశిష్ట ఆహ్వానితుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్(మాజీ ఎంపీపీ) బాలేశ్వర గుప్తా హాజర య్యారు.ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గానికి చెందిన పలువురు కార్యకర్తలు వివిధ రంగంలో ఉత్తమ సేవలందిన వారిని బిజెపి పార్టీ తరపున ఘనంగా సన్మానించి అభినందిం చారు. అనంతరం వారు మాట్లాడుతూదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలకే ఆదర్శమని గుర్తు చేశారు. దేశంలో పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఆదరణ పొందాయని చెప్పారు. సమాజంలో విశిష్ట సేవలు చేస్తున్న వ్యక్తులనందరిని ఏకధాటి పైకి తీసుకువచ్చి దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలన్నది బిజెపి లక్ష్యం అన్నారు. నేటి యువత బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు సదానందా రెడ్డి, సీనియర్ నాయకులు మనోహర్, పెద్దింటి నవీన్ కుమార్, బాలి శివ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, గాజుల శాంతు కుమార్, సుదర్శన్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి, నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుజుంటుపల్లి వెంకటేష్, కార్యదర్శి బొప్పి శ్రీహరి, ఓబీసీ మోర్చా నాయకుడు జహీర్ అబ్బాస్, మైనారిటీ మోర్చా నాయకుడు ఘనపూర్ వెంకటయ్య, బిజెపి కార్య కర్తలు తదితరులు ఉన్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా - దొండ్రంపల్లి రమేష్



**ధారూర్ సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి) :** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు అందరికి అందేలా కృషి చేస్తానని అంటున్న యువ నేత దొండ్రంపల్లి రమేష్, ఈ సందర్భంగా దొండ్రంపల్లి రమేష్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తానని గత పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కోసం అంకిత భావంతో ఎల్లవేళలా శ్రమించి పార్టీ మనుగడ కోసం కష్టపడ్డానని కష్టం వచ్చిన నష్టం వచ్చిన పార్టీని వీడకుండ గ్రామస్థాయి లో గ్రామంలో పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని గత అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం పనిచేశానని అన్నారు.తన సొంత పనులను సైతం పార్టీ గెలుపు కోసం పక్కన పెట్టి రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు లోను కాకుండా తన సొంత ఎజెండాతో పార్టీ కోసం నిరంతరం పని చేశానని స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ ప్రజలు పార్టీ హై కమాండ్ ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రగతి పథంలో నడిపిస్తానని గ్రామంలో ఉన్న సమస్యలు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి స్పీకర్ సహాయంతో గ్రామంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని గతంలో కూడా నా కుటుంబంలోని మా సొంత అన్న దొండ్రంపల్లి వెంకటేశం కాంగ్రెస్ పార్టీకి ఎంతో కృషి చేశారని కాంగ్రెస్ పార్టీకి సుమారు 30-40 సంవత్సరాలు పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడని దురదృష్ట వశత్తు మన మధ్యలో లేడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తనకు అధిష్టానం అవకాశం కల్పిస్తే ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేస్తానని పేదపేద ప్రజలకు సహాయం చేయాలని ఉద్దేశంతో ఆశయంతో ప్రజల మధ్యలోకి వస్తున్నానని ప్రస్తుతం కూడా పార్టీలో కొనసాగుతూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో మెంబర్ గా ప్రజలకు సేవలు అందిస్తూ అందరి ఆశీర్వాదాలతో ముందుకు వెళ్తున్నానని గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే గ్రామానికి 24 గంటలు ఎల్లవేళల అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని అంటున్న యువనేత దోండ్రంపల్లి రమేష్,

# ప్రజాసేవలో మీ సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి) :** ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాల్లో 43వ ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్గా ఉద్యోగం సాధించిన జగద్గిరిగుట్ట డివిజన్ సంజయ్ పురి కాలనీకి చెందిన అక్కెన పల్లి రంజిత్ రెడ్డి పేట్ బషీరాబాద్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన రంజిత్ రెడ్డి, ప్రజాసేవలో అందరికీ ఆదర్శంగా నిలిచి భావితరాలకు స్ఫూర్తిదాయ కంగా నిలవాలి. ఈ సందర్భంగా గ్రూప్ వన్ ఉద్యోగం సాధించిన రంజిత్ రెడ్డిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. రంజిత్ రెడ్డి జీవిత నేపథ్యం గమనిస్తే... చింతల్ లోని రెయిన్బో స్కూల్ లో పదవ తరగతి పూర్తిచేసి, మాసబ్ ట్యాంక్ లోని పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ పూర్తిచేసి, సీబీఐటి కళాశాలలో ఇంజనీరింగ్ విద్యను పూర్తిచేశారు. కాగా చిన్నప్పటి నుంచి చదువులో చురుగ్గా ఉన్న రంజిత్ రెడ్డి తల్లిదండ్రులు కూలిపని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉండగా 2022 సంవత్సరంలో తండ్రిని కోల్పోయిన రంజిత్ రెడ్డి స్థానిక వైష్ణవీ టెక్నో స్కూల్ లో టీచర్ గా పనిచేస్తూ తల్లి ప్రేరణతో "టీచర్"గా పనిచేస్తూనే జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూనే గ్రూప్ వన్ కు సంసిద్ధం అవుతూ మొదటి ప్రయత్నంలోనే డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వైష్ణవీ టెక్నో స్కూల్ చైర్మన్ నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి అరులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: బిఆర్ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి) :** 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ - 2 కి చెందిన ఎడ్విన్ పింటో (46), 125 - గాజుల రామారం డివిజన్ అంబేద్కర్ నగర్ లో నివాసం ఉండే జెంగలి బేతమ్మ భర్త నాగేష్ (38) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి జెంగలి బేతమ్మ కు (2,40,000/- రూపాయలు), ఎడ్విన్ పింటో కి (60,000/- రూపాయలు) విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా ఆయా డివిజన్లకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, మా నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు నవాబ్ భాయ్, కస్తూరి బాల్ రాజ్, సుంకరి చందు, శివ నాయక్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా అచ్చుతాపూర్ రోడ్





**యాలాల్ సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం అచ్చుతాపూర్ గ్రామం వెళ్లాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు ఏర్పాటు వస్తుంది బాగేపల్లి చౌరస్తా నుండి అచ్చుతాపూర్ నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటుంది సుమారు నాలుగు కిలోమీటర్ల వరకు పెద్ద పెద్ద గుంతలు పడడంతో వాహనదారులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు వర్షం కురిస్తే రోడ్డుపై గుంతలు గుండాలుగా కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు రాత్రివేళ గ్రామానికి వెళ్లాలంటే భయంగా ఉందని తెలిపారు రోడ్డు విషయమై స్థానిక ఎమ్మెల్యేకు అనేకసార్లు చెప్పినప్పటికీ రోడ్డు పనులు చేపట్టడం లేదని అన్నారు గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల క్రితం ఈ గ్రామానికి రోడ్డు మరమ్మత్తుల కోసం సుమారుగా 60 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో అవి కూడా వినియోగించకపోవడం కారణమైందని తెలిపారు ప్రస్తుతం కోటి రూపాయలు మంజూరు చేసి వీటి రోడ్డు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రస్తుతం తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దృష్టికి రోడ్డు విషయమై తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు

## జవన్గి గ్రామంలో వర్షానికి కూలిన ఇల్లు





**బషీరాబాద్ సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :** ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి జీవన్గి గ్రామంలో వర్షానికి కూలిన ఇల్లు గ్రామస్తులు కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల జీవన్గి గ్రామానికి చెందిన ఎనుముల చంద్రమ్మ భర్త సాయప్ప చెందిన ఇల్లు శనివారం అర్ధరాత్రి ఇటీవీపు గోడపడిపోవడం జరిగింది అక్కడున్న కాలనీవాసులు తెలిపారు.గత మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షానికి గోడలు పూర్తిగా దెబ్బతిని ఈపు గోడ మొత్తం పడిపోయిందని స్థానికులు తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితురాలు ఎనుముల చంద్రమ్మ ప్రభుత్వాన్ని వేడుకుంటుంది.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్**



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి ప్రతినిధి :** చంపాపేట్ డివిజన్లోని మాధవ నగర్ కాలనీలో దేవీ నవరాత్రుల సందర్భంగా జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏడవ రోజు పూజా కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముది రాజ్ మరియు అమల దంపతుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి నారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని పాడి పం టలు సమృద్ధిగా పండాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ అమలా ముదిరాజ్ పద్మమ్మ మరియు కార్తీక్ ముదిరాజ్ దీపక్ ముదిరాజ్ చైతన్య రెడ్డి సాయి రెడ్డి కిరణ్ యాదవ్ రంజిత్ గుప్తా అర్జున్ భావేష్ కుమార్ గోలు వంశీ మొదలగువారు పాల్గొని పూజలు నిర్వహించినారు.

## ఆఫీసర్స్ కాలనీ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణం కొరకు 34 లక్షల నిధులు మంజూరు

**- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి ప్రతినిధి :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ లో నూతన సిసి రోడ్ల నిర్మాణం కొరకు 34, లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినందుకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం 34 లక్షలు నిధులు మంజూరు చేయించినందుకు కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది అలాగే కాలనీలో త్రాగునీటి సమస్య, దోమల బెడద ఎక్కువగా ఉందని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది.

స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది మరియు ఒకటి ఒకటిగా కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాలాజీ, వైస్ ప్రెసిడెంట్ వెంకట్ బెజవాడ, పవిత్ర జనరల్ సెక్రటరీ మహేష్ గుప్తా, జాయింట్ సెక్రటరీ యాదగిరి, డ్యూప్యూటీ జనరల్ సెక్రటరీ రాజశేఖర్, కోశాధికారి రఘుపతి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్ మోహన్, మోహన్ రెడ్డి,రాంచందర్ నాయుడు,శ్యామ్ లాల్,వీరస్వామి,ఎన్ఎన్వి శ్రీనివాస్ రమేష్ నాయుడు డి.యమ్.శ్రీనివాస్,బచ్చు శ్రీనివాస్,రమేష్,జలందర్ రెడ్డి కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

మల్లాపూర్ సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి:

మహాత్మా గాంధీ చూపించిన సేవే మార్గం ఈ దేశానికి అనే నినాదాన్ని ప్రతి ఒక్కరు అలవార్చుకోవాలని కిసాన్ సెల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి అన్నారు.అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ పిసిసి సేవాదళ్ విభాగంరాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల



జితేందర్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువాడి నర్సింగరావు రాష్ట్ర సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించారు. జగిత్యాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం పుంద్ర శ్రీనివాస్ రెడ్డి,కోటగిరి ఆనంద్ గౌడ్,నర్సయ్య,ఎర్ర భూమయ్య,మర్రిపెల్లి మల్లయ్య,సరికేల మహిపాల్,సిరిపురం రవీందర్, బండారి రమేష్,జెటోత్ రాజేష్,రామ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## ఆశ్వయుజ షష్టి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

జగిత్యాలటౌన్,సెప్టెంబర్28,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్నశ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో 2025 సెప్టెంబర్ 28 ఆదివారం (భానువాసరే) ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షం షష్టి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను నిర్వహించారు ఈ కార్యక్రమంలోసూర్యభగవానుని విశిష్టత ను ఆలయ అర్చకులు శ్రీహరి వివరిస్తూ ఆదివారంసూర్యభగవానుని ప్రత్యేకదినం




ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడంవల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉందిఅష్టమిపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, భారతాల రాజసాగర్, రాజేష్, సత్యనారాయణ, నాయిని విద్యాసాగర్ రావు, సాయి కృష్ణ, ప్రవీణ్, డాక్టర్ ధనుంజయ, శ్రీ శైలం,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీ అలంకారం లో దర్శనం ఇచ్చిన సువర్ణ దుర్గ అమ్మవారు

జగిత్యాలటౌన్, సెప్టెంబర్28,ప్రజాజ్యోతి


జగిత్యాల పట్టంములోని దరూర్ కోదండ రామాలయం కళ్యాణ వేదిక ప్రాణగణంలో నెలకొలిపిన దుర్గా అమ్మవారికి భక్తులచే ఘనంగా శాకాంబరీ సేవను నిర్వహించారు ఈ శాకాంబరీ విశిష్టతను సువర్ణ దుర్గ సేవ సమితి సభ్యుడు అమ్మవారి విగ్రహాన్ని తయారు చేసిన బొద్దున రాంగోపాల్ వివరిస్తూ శాకాంబరీ



అలంకారం అంటే దుర్గమ్మవారు వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకులతో అలంకరించబడే ఒక విశిష్టమైన అలంకారం ఈ అలంకారాన్ని ఈ దసరా నవరాత్రుల లో ఒక్కరోజు చేస్తాము ఇలా శాకాంబరీ దేవి అలంకారం చేసుకోవడం ఇలా భక్తులకు దర్శనము ఇవ్వడము అమ్మకి చాలా ఇష్టం శాకాంబరీ అలంకారం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఆహాకారుల రూపం దుర్గమ్మవారు శాకాంబరీ దేవిగా రూపం దాల్చి, భూమి మీద కరువును పోగొట్టి, మానవాళికి ఆహారాన్ని అందించే రూపంగా ఈ అలంకారంలో కనిపిస్తారు అందుకే ఈ నవరాత్రుల లో ఒకరోజు ఈ విధంగా అలంకారం చేస్తాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్కరికీ మా సువర్ణ దుర్గా సేవ సమితి పక్షాన ధన్యవాదాలు అని అన్నారు ఈ సువర్ణ దుర్గా అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరికిఉ ండాలనివేడుకుంటున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ,భవానీ లు మాతలు

## మహారాజ దుర్గా సేవ సమితి వారి ఆధ్వర్యంలో పత్రోత్సవం

జగిత్యాల టౌన్, సెప్టెంబర్28, ప్రజాజ్యోతి



జగిత్యాల పట్టణంలోని కరింనగర్ రోడ్ లో వాసవి ఫంక్షన్ హాల్ లో దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ మహారాజ దుర్గా సేవ సమితి వారి ఆధ్వర్యంలో నెలకొలిపిన అమ్మవారి వద్ద భవానిలచే బిల్వ పత్రాలచే అమ్మవారికి ఘనంగా పత్రోత్సవం ను పూలోత్సవంని నిర్వహించారు ఈ కార్యక్రమంలో దీక్ష భవానిలతో పాటు భక్తులు పాల్గొన్నారు

## బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి ఇరవై మూడు ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన వీరుడు భగత్‌సింగ్

### మనుషులను చంపగలరేమో కానీ వారి ఆదర్శాలను చంపలేరు. భగత్ సింగ్

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి )

పట్టణంలోని 36 వార్డులో భగత్ సింగ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రివర్యులు టీ.జీవన్ రెడ్డి ,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ , మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహానుభావులు వీరిలో ఎప్పటికీ గుర్తుండిపోయే మహనీయులు భగత్ సింగ్ ఆయన పేరు వింటే చాలు యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉ ప్పొంగుతుంది. ఆయన ఆశయాలు ఆలోచనలు ఆవేశం ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపింది. గొప్ప



విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే వీరుడు మన భగత్ సింగ్.23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడి తన ప్రాణాలను అర్పించిన ధైర్యశీలి భగత్ సింగ్ సరిగ్గా 1931 భగత్ సింగ్‌తోపాటు విప్లవకారులు సుఖ్ దేవ్ ఈ కార్యక్రమంలో, భగత్ సింగ్ యువసేన సభ్యులు, నాయకులు,తదితరులు ఉన్నారు.

## ఇల్లందకుంటలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం

### 30కోట్ల లోన్ బడ్జెట్ పై సంబరాలు

ఇల్లందకుంట,సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి )

ఇల్లందకుంట మండల కేంద్రంలో నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు ఎండి రఫీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులకు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు



ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం నిర్వహించారు. నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు రఫీ మాట్లాడుతూ... 75 ఏళ్ళలో నూర్ భాషా దూదేకుల కులస్తుల అభివృద్ధి కోసం ఎన్ని ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు మారిన ఎవరు ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదని మొదటిసారి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 30కోట్ల లోన్ బడ్జెట్ కేటాయించడం పట్ల పాలాభిషేకం చేసినట్లు తెలిపారు.. మైనార్టీ ముస్లింలలో నూర్ భాషా దూదేకుల కులంలో అభివృద్ధికి నోచుకోక బేకరీలలో, సైకిల్ షాపులలో, పరుపులు కుట్టు కుంటూ, బ్యాండ్ మేళం వాయించు కుంటు తమ జీవనం కొనసాగిస్తున్నారని అలాంటి తమ కుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ఆర్థిక ఎదుగుదలకు కృషిచేసిన ముఖ్యమంత్రి కి ఇతర మంత్రులకు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా నూర్ భాషా దూదేకుల కులస్తులకు ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించి ఆర్థిక ఎదుగుదలకు సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ పెద్ది కుమార్ హాజరై మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ని ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనాలు ఎలక్ట్రికల్ స్కూటీలు వితంతువులకు ఒంటరి మహిళలకు లోన్ సౌకర్యాన్ని కల్పిస్తూ బాసటగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట కభారస్థాన్ అధ్యక్షుడు హుస్సేన్, నూర్ బాషా దూదేకుల కుల సంఘ రాష్ట్ర నాయకులు అన్వర్ బాబు, లాల్ మమ్మద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అ్గర్ పాషా, సిరిసేడు మైనార్టీ సెల్ అధ్యక్షుడు గపూర్, అక్బర్, అబ్బాస్,అలి, అబ్దుల్ గని, సర్దర్,కలిల్, హకీమ్ పాషా,మాంసబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

### తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

చొప్పదండి, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):

తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి ఉ ట్టిపడేలా ఆస్ట్రేలియా దేశంలో బతుకమ్మ సంబరాలు వైభవోపేతంగా జరిగాయి. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో బ్రిస్ బేన్ నగరంలో జరిగిన ఈ వేడుకలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అక్కడ నివసిస్తున్న తెలంగాణ వాసులే కాకుండా ఇతర ప్రవాసభారతీయులు వేడుకలకు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ సప్తసముద్రాలు దాటి ఇతర దేశానికి వచ్చి నివసిస్తున్నా కూడా తెలంగాణ సంప్రదాయాలనుపాటిస్తుండడం సంతోషంగా ఉందని తెలిపారు. బతుకమ్మ ఖ్యాతి ఖండాంతరాలు దాటడం తెలంగాణ సంస్కృతికి ఎంతో గర్వకారణమన్నారు.బతుకమ్మ, బోనాలతో పాటు ఇతర తెలంగాణ పండగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత



ఇస్తోందని వివరించారు. తెలంగాణ సంస్కృతిని పరిరక్షించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక చర్యలు తీసుకుంటున్నారని, బతుకమ్మ వంటి పండగల కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతికి తెలంగాణ నిలయమని, అందులో నుంచి పుట్టుకొచ్చిన బతుకమ్మ వంటి వేడుకలకు ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేకమని తెలిపారు. అలాంటి ప్రత్యేక గుర్తుపు కలిగిన బతుకమ్మ వేడుకలను ఆస్ట్రేలియా వంటి దేశంలో ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. పంచంలోని ప్రతీ ప్రాంతానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు పరిచయం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ సంబరాల్లో తెలంగాణ అసోసియేషన్ ఆప్ క్వీన్స్ ల్యాండ్ అధ్యక్షుడు నరేందర్ కుమార్ చొల్లూరి, ఉపధ్యక్షుడు మాధవ రెడ్డి గుర్రం, కార్యదర్శి దయాకర్ బచ్చు, అసోసియేషన్ ప్రతినిధులు ఉమేశ్ వంగపల్లి, సంతోష్ రావు ఏకే, విజయ నల్ల, శ్రీకళా రూపిరెడ్డి, ప్రియాంక కర్క, విజయ్ కోరబోయిన, ప్రేమలత వాసాల, విరించి రెడ్డి ఎక్కంటి, హరిత తన్నీరు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సి ఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

- బి ఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్.
- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 28( ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర మహిళలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా యావత్తు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని బి ఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు.కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌక్లో బిఆర్ఎస్ పార్టీ నగరశాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయకపోవడానికి నిరసిస్తూధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దాంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలియజేస్తూబతుకమ్మ పాటలను ఆడి పాడారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ పండుగకు పంపిణీ చేసిన చీరలను బిఆర్ఎస్ పార్టీ మహిళలు ధరించి వచ్చి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ...



తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్నీ అదేవిధంగా మహిళలను , రైతులను ప్రతి ఒక్కరిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని.. తెలంగాణ ప్రజలకు అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను నైవంచనకు గురిచేసిందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా.. కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. కెసిఆర్ హయాంలోతెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతోఉన్నారని. ప్రతి బతుకమ్మ పండుగకు మహిళలందరికీ చీరలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న రోజుల్లోకాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో పాటు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు గంది మహేష్ – మాధవి, ఎడ్ల సరిత– అశోక్, గుగ్గిల్ల జయశ్రీ– శ్రీనివాస్, నక్క పద్మ – కృష్ణ, నందెల్లి రమాదేవి, మర్రి భావన– సతీష్, తాటి ప్రభావతి, వాల రమణారావు, కంసాల శ్రీనివాస్, కుర్ర తిరుపతి, దిండిగాల మహేష్, బోనాల శ్రీకాంత్, తోటరాముడు ,ఏవి రమణ, ఐలేందర్ యాదవ్, దుర్శేడ్ మాజీ ఉ పసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మైనార్టీ నగర అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, నాయకులు నవాజ్ హుస్సేన్, మరియు ఆయా డివిజన్ల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణ మోచి బజార్లో భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఎమ్మెల్యే





మాట్లాడుతూ అతి పిన్న వయసులో దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.వెంట నాయకులు అడువాల లక్ష్మణ్,అరవింద్,భాను తేజ, అఖిలేష్,మారుతి,విశాల్ సందీప్ గట్ల శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్య కోర్స్ లతో ఉపాధి అవకాశాలు

### దసరా సెలవులలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం

### మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. విఠల్

తంగళ్ళపల్లి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)

తంగళ్లపల్లి మండలం మండేపల్లి ఆదర్శ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సర 32 మంది విద్యార్థులు వృత్తి విద్యకు సంబంధించి ఇంటర్న్‌షిప్ శిక్షణ తీసుకుంటున్నారని ప్రిన్సిపల్ ఎం. విఠల్ తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. తెలంగాణ సమగ్ర శిక్ష ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు కళాశాలకు



చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ లెవెల్ 4, విద్యార్థులు ఈ నెల 21 నుండి 30 వరకు పది రోజుల ఇంటర్నెట్ షిప్ శిక్షణ కొనసాగుతుందని ఫీజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ట్రేడ్ నుండి 20 మంది విద్యార్థులకు పవర్ జిమ్, ఆశిష్ జిమ్ సెంటర్ లో మరియు బ్యూటీ అండ్ వెల్నెస్ 12 మంది విద్యార్థులకు అక్షిత పార్లర్ లో శిక్షణ తీసుకుంటారని అలాగే మన నిత్యజీవితం లో రోజు జిమ్ మరియు బ్యూటీ టిప్స్ ప్రాక్టీస్ చేయడం వల్ల ప్రయోజనలు తెలుసుకుంటారని భవిష్యత్తు లో ఈ వృత్తి విద్య ద్వారా ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు ఎం. డి. హనీఫ్ మరియు వి సాయినవ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 28 ( ప్రజాజ్యోతి)

బతుకమ్మ వేడుకలను పట్టణ కేంద్రంలో శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మహిళా మోర్చా





రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి డాక్టర్ మేకల శిల్పా రెడ్డి, బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు ఈ కార్యక్రమం తదనంతరం చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీమతి అరకుల సుధ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి సుగుణ రెడ్డి రాష్ట్ర మహిళా మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోదాసు మాధవి కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడేపు రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి జిల్లా సెక్రెటరీ కర్నె హరీష జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి పల్లం అన్నపూర్ణ జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పండుగ మాధవి సిరిసిల్ల పట్టణం మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి వైశాలి మరియు ఎల్లారెడ్డిపేట మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు శ్రీమతి దాసరి పూర్ణిమ బిజెపి సీనియర్ నాయకురాలు శ్రీమతి పోకల భవాని జయ శ్రీ మరియు కౌసల్య పూజిత మరియు మహిళలు మరియు చిన్నపిల్లలు పెద్ద ఎత్తున హాజరయ్యారు=

# పేదింటి బిడ్డకు గ్రూప్ 2 జాబ్.

పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి
కూసుమంచి మండలం తురక గూడెం గ్రామానికి చెందిన కొమ్ము కల్పన ఆదివారం ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో కో-ఆపరేటివ్ అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ ఉద్యోగ సాధించింది. ఇటీవల సిడిపిఓ గా ఉద్యోగ సాధించి ములుగు జిల్లా ఏటూరు నాగారంలో విధులు నిర్వహిస్తున్నారు. గ్రూప్ 2 ఉద్యోగా సాధించడం పట్ల ఆమె మాట్లాడుతూ ఈ ఉద్యోగం సాధించడంలో తన భర్త కొమ్ము బాబురావు పాత్ర ఏమి లేనిది.. ఎప్పటికప్పుడు నన్ను ప్రోత్సహిస్తూ అవసరమైన సహాయ సహకారాల అందించాడు. కొమ్ము కల్పన పదో తరగతి వరకు వైరా సోషల్ రెసిడెన్సి గర్ల్స్ హాస్టల్లో చదివారు.



ఇంటర్మీడియట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలేజీలో పూర్తి చేసింది. బీటెక్ పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది.. ఎటువంటి శిక్షణ లేకుండానే తొలి ప్రయత్నంలోనే 2014లో వీఆర్వో గా ఉద్యోగ సంపాదించి నేలకొండపల్లి మండలంలో విధులు నిర్వహించింది. ఇటీవల సిడిపిఓగా ఉద్యోగం సాధించి ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో సిడిపిఓగా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించిన గ్రూప్ 2 ఫలితాల్లో కొమ్ము కల్పన కో-ఆపరేటివ్ అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ ఉద్యోగ సాధించింది. ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చెయ్యాలనేదే నా తపన. పేదల కోసమే నిరంతరం పనిచేస్తానని. నాకు వెన్నంటే ఉన్న నా కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వైరా ఎమ్మెల్యే.

**అభివృద్ధి, సంక్షేమ మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం.**

కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి:
రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, పేదల సంక్షేమ మార్గంలో నడుస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం సింగరేణి మండలంలో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల స్వంతింటి కల ఇందిరమ్మ ఇంటితో సాకారం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హాయాంలో 10 ఏండ్లు ఎదురు చూచిన అర్హుల్కైన వారికి డబల్ బెడ్ రూమ్ అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని పేదలను గుర్తించి వారికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు




మంజూరు చేయటమే కాక బిల్లులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. ఆకాలవర్షాలతో నష్టపోయిన రైతుల పంటలను సర్వే చేయించి వారికి పరిహారం ఇవ్వటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాసిరకమైన బతుకమ్మ చీరలను పంపిణి చేసిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అడపడుచులు అనందించేలా నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. ప్రజాశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత సృష్టిస్తుందని దానిని అధికమించటానికి రాష్ట్రం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతుందన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన
సింగరేణి మండలంలో బీటీ రోడ్ల పనులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు. భాగ్యనగర్‌తండా నుండి పోలంపల్లి వరకు రూ.80 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు, భజ్యాతండా%-% నుండి గిద్దవారిగూడెం వరకు రూ.170 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పనులు నాణ్యత లోపాలు లేకుండా గ్రామస్తులు పర్యవేక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో సోసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీడీవో పీ.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, బానోత్ రాంమూర్తి, బానోత్ దేవ్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, పెద్దబోయిన ఉమాశంకర్, అడప పుల్లారావు, కడియాల సుధాకర్, ఆలోత్ ఈశ్వరీనందరాజ్, బానోత్ రూప్ల, అజ్మీర ఈర్యా, కిలారి అప్పారావు, దారావత్ హేమలత బాలాజీ, అజ్మీర హేమ్లానాయక్, హట్కర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి లో స్థానిక రిజర్వేషన్లపై ఎమ్మెల్యేకు వినతి.

కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి:
స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీలకు అన్యాయం జరిగిందని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లికి వచ్చిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. సింగరేణి మంధలంలో అధికంగా ఎస్సీ జనాభా ఉన్న సింగరేణి పంచాయతీలో ఉన్న రెండు ఎంపీటీసీ స్థానాలలో ఒకటి కూడా కేటాయించలేదని వినతిలో తెలిపారు. గడిచిన 10 ఏండ్లలో ఎస్సీలకు ఒక సీటు కూడా కేటాయించలేదన్నారు. ఈ సారి కూడా ప్రాతినిధ్యం దక్కక పోవటం ఎస్సీలను అవమానించటమేనన్నారు. సింగరేణి ఎంపీటీసీ స్థానాలలో ఒక ఎంపీటీసీని ఎస్సీలకు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎస్సీలకు న్యాయం చేయటానికి కృషి చేస్తానని హీమీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదర్ల రాములు, తలారి చంద్రప్రకాష్, ఆదెర్ల శంకర్రావు, మండల కన్వీనర్ భోగిళ్ళ వెంకటేశ్వర్లు, సోమందల నాగరాజు, ఆదేర్ల రామారావు, పిట్టల నాగరాజు, సోమందుల రాములు, మేదరి వీర ప్రతాప్, తడికమల్ల నరేష్, తోగర హరీష్, నందనూరి సురేష్, కొమ్ము ఉపేందర్, వేమూరి థామస్, భయ్యా నాగేశ్వరరావు, చీకుర్తి రవీందర్, మేదరి రాజా, గంపల వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యంగా ఉండాలంటే ఏ పండ్లు తినాలి

శరీరానికి శక్తిని అందించడంలో పండ్లకు ఉన్న ప్రత్యేకత వేరు.పండ్లలో రకరకాల పోషకాలు,విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు దండిగా లభిస్తాయి. పండ్లు ఒక్కటే మనకు కడుపు నింపలేవు.శరీరానికి మరింత బలం కావాలంటే పండ్లతో ఎలాంటి ఆహారాలు తీసుకుంటే మంచిదో ఈ ఆర్టికల్ ద్వారా తెలుసుకుందాం.

మనలో చాలా మంది ఆకలి వేసినప్పుడు కడుపు నింపుకోవడానికి కనపడిన స్నాక్స్‌ను లాగించేస్తుంటాం. మరీ ముఖ్యంగా ప్రాసెసింగ్ చేసిన ఆహారాన్ని, వేపుళ్లను ఫ్రెంచ్ ఫ్రైస్,నూడిల్స్ లాంటివి తీసుకుంటుంటాం. కానీ ఇలాంటి ఆహారాల్లో ఎక్కువగా ఉప్పు,చక్కెర ఎక్కువగా వాడుతుంటారు.అందుకే వీటిని ఎక్కువగా తీసుకోకూడదు. వీటికి బదులుగా తాజా పండ్లు వంటి ప్రత్యామ్నాయాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటాం.ముఖ్యంగా ప్రతిరోజూ సాయంత్రం పూట మనకు ఆకలివేసిన సమయంలో స్నాక్స్ కావాలని భావించినప్పుడు ఏదో ఒక పండును తింటుంటాం.ఇది మంచి పద్ధతే. కానీ పండుతో మన ఆకలి తీరదు. దీంతో చిప్స్,బిస్కెట్లు, కేకులు మిర్చి బజ్జీలు,ఉప్పు కలిపిన పదార్థాలు లాంటివి ఏవేవో తింటుంటాం. వీటి బదులు పండుతో పాటు బాదంపప్పు, పిస్తా పప్పు, జీడిపప్పు, వాల్‌నట్స్ లాంటివి తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. అంతేకాకుండా పెరుగుతో చేసిన పదార్థాలు లాంటివి తీసుకుంటే శరీరానికి ప్రొటీన్లు, మంచి కొవ్వులు లభించి అదనపు శక్తిని ఇస్తాయి.ఉదాహరణకు ఒక యాపిల్ పండుతో పాటు కొన్ని వాల్‌నట్స్‌ను తీసుకుంటే ఆకలితో పాటు ఆరోగ్యం కూడా మీ సొంతమవుతుంది.మామిడి, బొప్పాయి, అరటి వంటి లేత పసుపు రంగు గల పండ్లలో



విటమిన్-ఎ ఎక్కువగా ఉంటుంది.ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. బత్తాయి, నారింజ వంటి పండ్లను తీసుకుంటే జలుబు చేస్తుందని చాలామంది భావిస్తుంటారు. కానీ ఇది నిజం కాదని పలువురు వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. పుల్లగా ఉండే పండ్లను తీసుకుంటే శరీరానికి విటమిన్-సి ఎక్కువగా లభిస్తుంది.దానిమ్మ, సపోటా,జామ వంటి పండ్లను తింటే కేలరీలు ఎక్కువగా లభిస్తాయి.పండ్లతో పాటు మొలకెత్తిన గింజలు తిన్నా శరీరానికి అదనపు శక్తి చేకూరుతుంది. శాకాహారం తినేవారిలో బీ12 లోపం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వారు ఉసిరి, క్యారెట్, ఖర్జూరం వంటి డ్రైఫ్రూట్స్‌ను తీసుకుంటే రకరకాల పోషకాలు శరీరానికి లభిస్తాయి.మొలకెత్తిన గింజలు తినలేని వారు గోధుమ గడ్డి జ్యూస్ కూడా తీసుకోవచ్చు. వెన్న తింటే శక్తిని పొందవచ్చు. కానీ కాస్త ఎక్కువ సమయం పడుతుంది. కానీ ప్రతిరోజూ తింటే మాత్రం గుండెకు ప్రమాదం. కాబట్టి ప్రతిరోజూ కాకుండా వారానికి రెండు లేదా మూడు సార్లు తినడం మంచిది

శరీరానికి ఎంత శక్తి అవసరం శరీరానికి శక్తి కావాలంటే నిర్దిష్ట మొత్తంలో ఆహారం తీసుకోవాలి. అంటే కేలరీలు ఉండే ఆహారాన్ని తినాలన్నమాట. అయితే అసలు మానవ శరీరానికి ఎన్ని క్యాలరీలు అవసరం అనే అంశంపై చాలామంది స్పష్టత ఉ ండదు.ముఖ్యంగా బరువు తక్కువగా ఉ న్న వారు ఎక్కువ కేలరీలుఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ బరువు ఉన్న వారు తక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుత జీవన విధానం ఆధారంగా సాధారణ బరువు ఉండే వారికి ప్రతిరోజు 1600 నుంచి 1800 కేలరీలు ఉండే ఆహారం అవసరమవుతుంది. ప్రతిరోజు తాజాపండ్లతో పాటు డ్రైఫ్రూట్స్, పెరుగు పదార్థాలను తీసుకుంటే శరీరానికి ఫైబర్, ప్రొటీన్‌లతో పాటు మంచి కేలరీలు అందుతాయి.ఒకవేళ కేలరీలు తగ్గించుకోవాలంటే ఎక్కువ కేలరీలు ఉండే ఆహారం తీసుకోవడం మానేయాలి. ఇలాంటి వాళ్లు పంచదార, స్వీట్లు, ఫ్రై ఫుడ్,కూల్‌డ్రింకులు, కేకులు, ఐస్‌క్రీమ్‌లు, పిజ్జాలు, బర్గర్లు, ఆల్కహాల్ వంటివి తీసుకోకూడదు.చిన్నపిల్లలకు,పాలిచ్చే తల్లులకు,గర్భవతులకు పోషకాలు అధికంగా అసవరం కాబట్టి వారి ఆహారంలో ఎక్కువ కేలరీలు ఉండాలి. అంటే వాళ్లు పాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి.మధుమేహం ఉ న్నవారికి సరిపడా కేలరీలు ఉన్న ఆహారమే ఇవ్వాలి.టీబీ ఉన్నవారు అత్యధిక కేలరీలు ఉండే ఆహారం తీసుకోవాలి. మనం చేసే పనిని బట్టి కూడా కేలరీల అవసరం మారుతుంటుంది. ఎక్కువగా పనిచేసే వారు ప్రతిరోజు 2,200 కేలరీల ఆహారం తీసుకోవచ్చు.కాగా శరీరానికి సరిపడా శక్తి కావాలంటే తినే భోజనంలో పిండి పదార్థాలు,ప్రొటీన్లు, కొవ్వులు,విటమిన్లు,ఖనిజాలు, నీరు సమపాళ్లలో ఉండేలా చేసుకోవాలి. అయితే వీటిని కొలుచుకుని, చూసుకుని తినాల్సిన పని లేదు. మనం రోజూ తినే అన్నం, చపాతీలను ఏదో ఒక పప్పుతో కలిపి తీసుకుంటే చాలు. పిండి పదార్థాలకు ప్రొటీన్‌ను జత చేసుకున్నట్లే.శరీరానికి కావలసిన క్యాలరీలు మాంసాహారంలో అధిక మొత్తంలో ఉంటాయి. అలాగని రోజూ దీన్నే తింటే ఇందులో ఎక్కువగా ఉండే కొవ్వులు శరీరంలోకి చేరతాయి. అది ఆరోగ్యానికి అంత మంచిది కాదు. కాబట్టి వారానికోసారో.. రెండుసార్లో తినాలి. శరీరానికి కావలసిన ప్రొటీన్లు, ఎ, డి, ఇ విటమిన్లు, కొవ్వులు ఉండే కోడిగుడ్లను ఆహారంలో భాగం చేసుకోండి. ఎప్పుడో జ్వరం వచ్చినప్పుడు తప్ప చాలామంది బ్రెడ్ జోలికి వెళ్లరు. కానీ అదనపు బలం కావాలని భావించే వారు మాత్రం రోజూ దీన్నిఆహారంలో భాగం చేసుకోవాలి. ప్రతి బ్రెడ్ స్లైస్‌లో 69 క్యాలరీలుంటాయి.



# తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించిన కొడుకు లక్ష్యసాధనలో విజయం

- **తండ్రి ఆటోవాలా... కొడుకు ఎంపీడీవో.**
- **సివిల్స్ సాధించడమే నా లక్ష్యం**

**కంచెపోగు వంశీ కృష్ణ**

కల్లూరు సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి
కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాడు. విద్యకు పేదరికం అడ్డు కాదని కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిరూపించిన తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపీడీవో పోస్ట్ సాధించారు. మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన కంచిపోగు వంశీ కృష్ణ . తండ్రి రాములు ఆటో డ్రైవర్ గా, తల్లి సుశీల వ్యవసాయ కూలిగా పనిచేస్తూ తమ కొడుకుని ఉన్నత స్థానంలో చూడాలని లక్ష్యంతో కష్టాలను లెక్కచేయకుండా ఉన్నత చదువులు చదివించారు. తన తండ్రి ఆశను నిజం చేస్తూ గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీవో పోస్ట్ సాధించి వంశీకృష్ణ తన తల్లిదండ్రులకు కానుక ఇచ్చాడు .బాల్యం నుండి చదువు మొత్తం ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ నలుగురికి ఆదర్శంగా నిలిచి విద్యాభ్యాసం విద్య ఒకటి నుండి ఐదు వరకు ఎంపీపీ చెన్నూరు లో 5వ.తరగతి వరకు,6నుండి10వరకు ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాల్వంచ, ఇంటర్మీడియట్ కృష్ణవేణి కాలేజ్, జి బి ఐ ఈ టి (మొయినాబాద్) కాలేజీలో బిటెక్ ,ఇగ్నూ(ఐ జి ఎన్ ఓ యూ)లో రాజకీయ శాస్త్రం లో ఎంఏ, ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్ డి కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్ సి స్టడీ సర్కిల్లో సివిల్ సర్వీస్కు కోచింగ్






తీసుకున్నారు. 2024 యూపీఎస్సీ మెయిన్స్ రాశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 4 ,గ్రూప్ 3 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ సర్వీసులో 930 ర్యాంకు సాధించి ఎంపీడీవో గా సెలెక్ట్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ నా చదువుకు, పోటీ పరీక్షల్లో నా తల్లిదండ్రుల తో పాటు నా బ్రదర్ నాగరాజు ప్రోత్సాహం సహాయం దోహద పడిందని అన్నారు.

# వీరలక్ష్మి అలంకారంలో అమ్మవారి దర్శనం

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి:
పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. ప్రతి రోజూ భిన్నమైన అలంకారాల్లో అమ్మవారు దర్శనమిస్తుండగా, ఆదివారం (ఏడవ రోజు) వీరలక్ష్మి అలంకారం భక్తులను ఆకట్టుకుంది. కవచాలంకారం, శోభాయమానమైన పుష్పాలతో అలంకరించిన అమ్మవారు, వీరలక్ష్మి రూపంలో సింహాసనంపై కూర్చొని భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు.



వీరలక్ష్మి రూపం శౌర్యానికి, ధైర్యానికి ప్రతీకగా భావిస్తారని, ఈ దర్శనం కలిగిన వారికి జీవితంలో అడ్డంకులు తొలగిపోవడంతో పాటు ఆత్మస్థైర్యం, శక్తి లభిస్తుందని పురోహితులు వివరించారు. శరన్నవరాత్రి పరిసరాలు భక్తుల నినాదాలతో మార్మోగాయి. వందలాది మంది అమ్మవారిని సేవించి తరించారు. ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, సాయంత్రం హారతులను భక్తి, శ్రద్ధలతో సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు అమరవాది మురళి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ అమ్మవారి దయకు పాత్రులై అందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సంతోషభరిత జీవితం పొందాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రులలో భాగంగా రాబోయే రోజులలో మరిన్ని ఆహ్లాదకరమైన అలంకారాల్లో అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు.

# లక్షలు దోచుకుంటున్న ఇసుక మాఫియా

**ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దందా**
**నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వితే చర్యలు తప్పవు**
**పేరుకే అనుమతులు%ౕ% నిబంధనలు మాత్రం పాటించరు**
**ట్రాక్టర్‌కు రూ.5 వేలు.. 6 వేలు వామ్మో**
**ట్రాక్టర్ అనుమతి పత్రం తప్పనిసరి - సీఐ**
**అక్రమ ఇసుక దందాను అడ్డుకునేదెవరుౕ?**

%టేకులపల్లి,సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి:
రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలతో అడవి వాగులు, గుంటలు ఇసుకతో నిండిపోయాయి. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకున్న ఇసుక మాఫియా, ఇల్లందు



నియోజకవర్గంలోని దట్టమైన అడవుల నుంచి నిర్బంధం లేకుండా ఇసుక తవ్వకాలు చేసి తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇసుక నాణ్యత బట్టి ఒక్క ట్రాక్టర్‌కు రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. ట్రాక్టర్లు రాత్రింబవళ్లు నిరాటంకంగా అడవుల నుంచి ఇసుకను



తరలిస్తుంటే, ఫారెస్ట్ అధికారులు మాత్రం నిశ్చలంగా ఉంటున్నారని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.
స్థానికులపై కఠినం %-% మాఫియాపై మౌనం
సాధారణ గ్రామస్థులు చిన్న మొత్తంలో ఇసుక తెచ్చుకోవాలన్నా అనుమతులు తప్పనిసరి. పర్మిషన్ లేకుండా తెస్తే అధికారులు కేసులు పెట్టి ఇబ్బంది పెడతారు. కానీ వందలాది ట్రాక్టర్లు బహిరంగంగా ఇసుకను తరలిస్తున్నా ఆపడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. “పేద ప్రజలపై కఠినం, మాఫియాపై మౌనం ఎందుకు?” అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.
అడవికి, పర్యావరణానికి ముప్పు
అడవిలో నిరంతర తవ్వకాలతో నేల దెబ్బతింటూ, భారీ వర్షాలకు పెద్దపెద్ద వృక్షాలు నేలకూలుతున్నాయి. వృక్ష సంపద తగ్గిపోవడంతో భవిష్యత్ తరాలు ఆక్సిజన్ కొనే పరిస్థితి వస్తుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అడవి ప్రాంతాలు క్రమంగా ఖాళీ అవుతుండటం గమనించదగ్గ అంశమని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
పర్మిషన్ పేరుతో దందా
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పంచాయతీలు లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇసుక ఇవ్వాలని అనుమతులు ఇస్తున్నాయి. ఒక్క ట్రాక్టర్ ఇసుక రూ.3 వేలకే దొరకాలి. కానీ ట్రాక్టర్ యజమానులు ఈ పర్మిషన్లను సాకుగా చూపించి లబ్ధిదారులకు కాకుండా బయట గ్రామాలకు రూ.5 వేల %-% రూ.6 వేలకే అమ్మేస్తున్నారు. దీంతో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతుండగా, అక్రమార్కులు రెండు మూడు వేల అదనంగా వసూలు చేసి లాభాలు గడిస్తున్నారు.
అక్రమ ఇసుక దందాను అడ్డుకునేదెవరు%ౕ?
మండల పరిధిలోని పలు గ్రామాల్లో రోజుకు మూడుపూటలా ఇసుక రవాణా కొనసాగుతోంది. ఒకో గ్రామంలో రోజుకు ఆరు పైగా ట్రాక్టర్లు నిరాటంకంగా తిరుగుతున్నాయి. ఈ అక్రమ దందాతో కాలువలు, చెరువులు, కుంటలు నష్టపోతున్నాయని ప్రజలు చెబుతున్నారు. “అధికారులకు సమాచారం ఇచ్చినా, డయల్ 100కి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఒక్కసారి వచ్చి చుట్టుపక్కల చూసి వెళ్లిపోతారు. తర్వాత అదే పరిస్థితి కొనసాగుతుంది” అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
పేరుకే అనుమతులు%ౕ% నిబంధనలు మాత్రం పాటించరు
పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే 2 నుంచి 4 టిప్పుల ఇసుకకు అనుమతులు ఇస్తున్నారు. కానీ ట్రాక్టర్ యజమానులు ఈ సమయ పరిమితులను పట్టించుకోకుండా రాత్రివేళల్లో కూడా రవాణా చేస్తున్నారు. ఇసుక తరలింపు నియంత్రణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు మండిపడుతున్నారు.
అధికారుల నిఘా కరువు
కిన్నెరసాని, ముర్రేడు, తెల్లవాగు, ఓసి వాగుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర గ్రామాలకు ఇసుక తరలింపులు సాగుతున్నాయి. రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్షాకాలంలో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక కూడా దొరకదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వితే చర్యలు తప్పవు
“ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక పర్మిషన్ తీసుకున్నవారు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు. అక్రమ రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం” అని తహసీల్దార్ వీరభద్రం హెచ్చరించారు.
ట్రాక్టర్ అనుమతి పత్రం తప్పనిసరి – సీఐ
“ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరి. 18 ఏళ్ల పైబడినవారే ట్రాక్టర్ నడపాలి. మద్యం తాగి వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేస్తాం” అని సీఐ బత్తుల సత్యనారాయణ స్పష్టం చేశారు

# గ్రీన్ భద్రాద్రి సేవలు అమోఘం

**లిజీయర్ మఠం అధ్యక్ష, కార్యదర్శులు గట్టు వెంకటాచార్య, ఎన్సిహెచ్ చక్రవర్తి ప్రశంస**

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి:
పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ భద్రాద్రి అందిస్తున్న సేవలు అమోఘమని అధ్యక్ష కార్యదర్శులు గట్టు వెంకటాచార్య, ఎన్సిహెచ్ చక్రవర్తి అన్నారు. ఆదివారం పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ ప్రాంగణంలో గ్రీన్ భద్రాద్రి , జీయర్ మఠం,వికాస తరంగిణి సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్య క్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ, చెట్లు నరికివేత తో పట్టణం కాంక్రీట్ జంగిల్‌గా మారిందని, గ్రీన్ భద్రాద్రి వారు గత పద్నాలుగు సంవత్సరాలుగా పెద్ద పెద్ద మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ పట్టణానికి పచ్చదనాన్ని తీసుకొచ్చారని ప్రశంసించారు. సీతారాముల దర్శనం కోసం విచ్చేసే భక్తులకు చల్లటి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం గ్రీన్ భద్రాద్రి మహోన్నత కృషికి ఫలితమని పేర్కొన్నారు. భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ, తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టే లలిత, కోఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, పాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, తాళ్లపూడి రాము, ఇ. రంగారెడ్డి, గుడికందుల నాగేశ్వర్రావు, వనజా రామం, సరస్వతి శిశుమందిర్ ప్రిన్సిపాల్ గీత, తాతోలు దుర్గాచారి, నాగేంద్ర ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.



# సాధారణ స్థితికి మూసీ నది ప్రవాహం

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పర్యటించారు. శానిటేషన్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఉప్పల్ భగాయత్ సమీపంలో మూసీ ప్రవాహం క్రమంగా తగ్గుముఖం పట్టింది. వాటర్ ప్రెజర్‌తో క్లీనింగ్ చేయిస్తూ దోమలు, అంటువ్యాధుల నివారణకు శానిటేషన్ చేశారు. ఇంకా కొన్ని ప్రాంతాలు మురికిలోనే ఉన్నాయి. శనివారం) మూసీ వరదలో చిక్కుకున్న ఎంజీబీఎస్ తేరుకుంది. బస్టాండ్ ఆవరణలో పేరుకుపోయిన బురదను పారిశుధ్య కార్మికులు తొలగించారు. త్వరితగతిన సహాయ చర్యలు చేపట్టి తిరిగి ఆర్టీసీ బస్సు సేవలను అధికారులు ప్రారంభించారు. ప్రయాణికులు ఎవరూ ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. బస్టాండ్‌లో వరద కారణంగా శనివారం ఊర్లకు వెళ్లలేకపోయినా ప్రయాణికులు, తాజా సర్వీసులు ప్రారంభం కావడంతో ప్రయాణికులు సొంతూళ్లకు బయలుదేరి వెళుతున్నారు. దసరా పండక్కి ఊరెళ్లే ప్రయాణికులతో ఎంజీబీఎస్ కళకళలాడుతోంది. శనివారం కురిసిన వర్షానికి మూసీ నదికి ఒకేసారి 35 వేల క్యూసెక్కుల వరద రావడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. భారీ వరద ముంచెత్తడంతో మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అంతా బిక్కుబిక్కుమన్నారు. ఉస్మాన్‌సాగర్ 12, హిమాయత్‌సాగర్ 9 గేట్లను ఎత్తి 35 వేల క్యూసెక్కులకు పైగా నీరు మూసీ నదిలోకి వరద నీటిని విడుదల చేశారు. దీంతో ఒకేసారి అంత పెద్ద మొత్తంలో నదిలోకి ప్రవాహం పోటెత్తడంతో పరివాహక ప్రాంతాల్లోని రోడ్లు, వంతెనలు, కాలనీలు అన్నీ నీట మునిగాయి. ఈ ప్రభావం బాపూఘాట్ నుంచి మూసారాంబాగ్ వరకు తీవ్రంగా కనిపించింది. మూసానగర్, రసూల్‌పురా, వినాయక వీధి, శంకర్‌నగర్‌లలో వందల ఇళ్లు నీట మునిగి నానా ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లోని 600 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ వంతెనలపై వాహన రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. వరద ప్రవహించే క్రమంలో మూసీ బ్రిడ్జిలను తాకుతూ వరద ప్రవహించింది. వంతెనపై స్లాబ్ వేసేందుకు ఏర్పాటు చేసిన ఇనుప సెంట్రింగ్ భారీ శబ్దాలతో కొట్టుకుపోయింది. ఇప్పుడు కాస్త మూసీ నదిలో వరద తగ్గుముఖం పట్టడంతో జనాభాలు ఒక్కొక్కరు సొంతిళ్లకు వెళుతున్నారు. ఎంజీబీఎస్ నుంచి బస్సు సర్వీసులు ప్రారంభమయ్యాయి. శనివారం కురిసిన వర్షానికి ఎంజీబీఎస్‌లో పేరుకుపోయిన బురదను ఈ ఉదయం నుంచి సిబ్బంది తొలగించారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. బస్టాండ్‌లో వరద కారణంగా శనివారం ఊర్లకు వెళ్లలేకపోయిన ప్రయాణికులు, తాజాగా సర్వీసులు ప్రారంభం కావడంతో ఇప్పుడు బయలు దేరుతున్నారు. ప్రస్తుతం బస్టాండ్ ప్రయాణికులతో కళకళలాడుతోంది. ఇక్కడికి వచ్చే మార్గంలోని శివాజీ బ్రిడ్జి, ఎంజీబీఎస్‌లోని ప్లాట్‌ఫాం 56, 58, 60 వద్ద బురద భారీగా పేరుకుపోయింది. దీన్ని తొలగించేందుకు ఆర్టీసీ సిబ్బంది శ్రమిస్తున్నారు. బురద శుభ్రం చేసిన తర్వాత మధ్యాహ్నం నుంచి ఇక్కడికి బస్సులను అనుమతించే అవకాశముంది. పలు ప్రాంతాల నుంచి జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. ప్రయాణికులు పికప్ పాయింట్ల వద్దకు వెళ్లాలని ఆర్టీసీ సిబ్బంది సూచిస్తున్నారు. ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్, జేబీఎస్ నుంచి జిల్లాలకు బస్సులు నడుస్తున్నాయి. రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు పికప్ పాయింట్ల వద్దకు వెళ్లాలని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి కలిపి 4,847 క్యూసెక్కుల నీటిని మూసీలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. శుక్రవారం రాత్రి అత్యధికంగా జంట జలాశయాల నుంచి 36 వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేశారు. జంట జలాశయాలకు ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో తగ్గడంతో అవుట్ ఫ్లోను అధికారులు తగ్గించారు. ఉస్మాన్ సాగర్‌కు 1100 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది. ఇక్కడి నుంచి 884 క్యూసెక్కుల నీటిని మూసీకి విడుదల చేస్తున్నారు. హిమాయత్ సాగర్‌కు 4 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ఇక్కడి నుంచి 3,963 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి విడుదలవుతున్న అవుట్ ఫ్లో తగ్గడంతో మూసీ పరివాహక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇళ్లలోకి బురద చేరడంతో శుభ్రం చేసుకుంటున్నారు.

# కొత్త డిపోలు, బస్ స్టేషన్ల పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి..

చండూర్ బస్ స్టేషన్ 12. చౌటుప్పల్ బస్ స్టేషన్ 13. ఐజా బస్ స్టేషన్ 14. వనపర్తి బస్ స్టేషన్ 15. పెబ్బేర్ బస్ స్టేషన్ 16. కొల్లాపూర్ బస్ స్టేషన్ 17. పెంట్లవెల్లి బస్ స్టేషన్ 18. దమ్మపేట బస్ స్టేషన్ 19 మండలపల్లి బస్ స్టేషన్ 20. అశ్వరావుపేట బస్ డిపో 21. హుస్నాబాద్ బస్ డిపో 22. కథలాపూర్ బస్ స్టేషన్ 23. గోదావరిఖని బస్ స్టేషన్ 24. గూడూరు బస్ స్టేషన్ 25. మర్రిగూడ బస్ స్టేషన్ 26. నెక్కొండ బస్ స్టేషన్ 27. నర్సంపేట బస్ స్టేషన్ 28. వలిగొండ బస్ స్టేషన్ 29. నర్సంపేట బస్ స్టేషన్ (గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ షాపింగ్ కాంప్లెక్స్) 30. నెక్కొండ బస్ స్టేషన్ (షాపింగ్ కాంప్లెక్స్) పైన పేర్కొన్న బస్ స్టేషన్ల మంజూరు దృష్ట్యా, ఆమోదం పొందిన పనుల అమలుకు అవసరమైన అన్ని చర్యలను ప్రారంభించాలని సివిల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. గత 10 సంవత్సరాలు ఆర్టీసీ నిర్వీర్యం అయి ఇబ్బందుల నుండి మహా లక్ష్మీ పథకం ద్వారా నూతన బస్సుల కొనుగోలు, కొత్త బస్సు డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్ ల అభివృద్ధితో పాటు తమ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి సారించిందని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం అనే 3 విధానాలతో ఆర్టీసీ మరింత ముందుకు పోతుందన్నారు.



# నక్సలిజం అంతానికి సిద్ధాంతపరంగా పోరాడాలి

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన భారత్ మంథన్ 2025 కార్యక్రమంలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో 2026 మార్చి 31 నాటికి భారత్‌లో పూర్తిగా నక్సలిజాన్ని అంతం చేస్తామని పునరుద్ఘాటించారు. 2026 మార్చి 31 నాటికి భారత్ నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం. చాలా మంది సాయుధ కార్యకలాపాలను ముగిస్తే నక్సలైట్ల సమస్య అంతం అవుతుందని అనుకుంటారు. కానీ అలా జరగదు. అసలు మావోయిస్టుల సమస్య ఎందుకు వచ్చింది? దేశంలో ఎందుకు అంతలా అభివృద్ధి చెందింది? దీనికి సిద్ధాంతపరమైన మద్దతు ఎవరు ఇచ్చారు? నక్సలిజం సిద్ధాంతాలను సమాజం అర్థం చేసుకోనంత కాలం దీనిని అంతం చేయలేము. మనం నక్సలైట్లను సరెండర్ చేయడం లేదా భద్రతా దళాలు మట్టుపెట్టేలా చేయగలం, కానీ సిద్ధాంత పరంగా వస్తే చాలా ప్రయత్నాలు చేయాలి. ఇందుకోసం పెద్ద ఎత్తున చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. మావోయిస్టులు మన దేశ ప్రజలని, వారిని మనమే ఎందుకు చంపాలని వారికి మద్దతు ఇస్తున్న వామపక్షాలు మమ్మల్ని ప్రశ్నిస్తున్నాయి. మాకు వారిని చంపాలనే ఉద్దేశం లేదు. దాదాపు 290 మందికిపైగా ఆయుధాలు పట్టిన వారు హతమయ్యారు. ఇంకా 1,090 మంది అరెస్ట్ అయ్యారు. ఎక్కడైనా అరెస్ట్ చేసే అవకాశం వస్తే తప్పకుండా వారిని అదుపులోకి తీసుకుంటాం. ప్రభుత్వ విధానాలతో 881 మంది సరెండర్ అయ్యారు. నక్సలైట్లు సరెండర్ లేదా అరెస్ట్ చేసేందుకు అన్ని విధాల ప్రయత్నించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. వారికి ఒక



అవకాశం ఇవ్వాలని చెప్పాం. ఇందుకోసమే నక్సలైట్ల కోసం అద్భుతమైన సరెండర్ విధానాన్ని తీసుకువచ్చాం. అయినా సరే ఆయుధాలు తీసుకుని అమాయకులైన పౌరులను చంపుతుంటే భద్రతా దళాలకు మరో ఆప్షన్ ఉండదు. బుల్లెట్లకు బుల్లెట్లతోనే సమాధానం చెప్పాల్సి ఉంటుంది." అని అమిత్ షా తెలిపారు. అంతర్గత భద్రతపై మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సాధించిన రికార్డులను అమిత్ షా గుర్తు చేశారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి భారత్ మూడు అంతర్గత సమస్యలతో సతమతమవుతుందని చెప్పారు. జమ్ము కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల అంతర్గత సమస్యలతో పాటు వామపక్ష తీవ్రవాదం దేశంలో శాంతికి విఘాతం కలిగించిందని తెలిపారు. "ఈ మూడు సమస్యలు దాదాపు 5 దశాబ్దాలుగా దేశంలో అనేక మంది ప్రాణాలు తీస్తూ శాంతి లేకుండా చేస్తోంది. ముఖ్యంగా భారీ బడ్జెట్‌ను ఇందుకు కేటాయించాల్సి వచ్చేది. పేద ప్రజల సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన బడ్జెట్‌ను ఈ సమస్యల పరిష్కారానికి మళ్లించాల్సి వస్తుంది. కానీ మోదీ ప్రధాని బాధ్యతలు చేపట్టాక వీటిని గుర్తించి అనేక చర్యలు తీసుకున్నారు." అని అమిత్ షా అన్నారు.

# గ్రూప్-2 ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

శుభవార్త అందించాలని భావించిన కమిషన్ గ్రూప్ 2 తుది ఫలితాలు విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా కానుకగా గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఆదివారం విడుదల చేసింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 783 గ్రూప్ 2 పోస్టులకు 2024 డిసెంబర్ 15, 16 తేదీలలో రాత పరీక్ష నిర్వహించారు. గ్రూప్ 2 అభ్యర్థుల మార్కులను, జనరల్ ర్యాంకు జాబితాను టీజీపీఎస్సీ మార్చి నెలలో ప్రకటించింది. గ్రూప్ 2 పరీక్షకు హాజరైన అభ్యర్థులు ఫలితాలు చెక్ చేసుకుని సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరయ్యారు. అంతా పరిశీలించాక మెరిట్ ప్రకారం రిజర్వేషన్ల ఆధారంగా ఆయా పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసింది టీజీపీఎస్సీ. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఒకసారి గ్రూప్ 2 పోస్టులు భర్తీ చేశారు. తరువాత మరోసారి గ్రూప్ 2 నిర్వహించినా పేపర్ల లీకులతో పలు ఎగ్జామ్స్ తో పాటు ఈ పరీక్షల ఫలితాలు రద్దు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం టీజీపీఎస్సీలో ప్రక్షాళన చేసింది. ఇటీవల గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల తరువాత జనరల్ ర్యాంకింగ్స్ సైతం ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసింది. గత ఏడాది డిసెంబర్ నెలలో పరీక్ష నిర్వహించి మార్చి 11న మార్కుల వివరాలు, జనరల్ ర్యాంకింగ్స్ విడుదల చేసి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసింది. గ్రూప్ 2 పరీక్ష ద్వారా మున్సిపల్ కమిషనర్, సబ్-రిజిస్ట్రార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఏసీటీవో, తహసిల్దార్, ప్రొహిబిషన్ %ఓ% ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

## వాహనదారులకు బిగ్ అలర్ట్..

మొదటిపేజీ తరువాయి..

నిర్దేశిత గడువులోగా( సెప్టెంబర్ 30) మార్చుకోవాలని లేదంటే.. ఆర్టీఏ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని గతకొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇది కాస్తా రాష్ట్ర ఆర్టీఏ అధికారుల దృష్టికి చేరడంతో ఈ ప్రచారంపై తాజాగా అధికారులు స్పందించారు. ఈ ప్రచారంలో వాత్సవం లేదని దాన్ని ఖండించారు. పాత వాహనాలకు కొత్త హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు బిగించేందుకు తాము ఎలాంటి గడువు విధించలేదని తెలిపారు. పాత వాహనాలకు హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ బిగించాలనే అంశం ఇంకా ప్రభుత్వ పరిశీలనలో ఉందని.. దీని ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి అధికారిక ఆదేశాలు రాలేదని స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం చర్చించి.. తుది నిర్ణయం తీసుకున్న తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. నంబర్ ప్లేట్ల మార్చుకోకపోతే జరిమానలు విధిస్తారనే ప్రచారాన్ని నమ్మవద్దని స్పష్టం చేశారు.

# నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క!

మొదటిపేజీ తరువాయి..

ఆల్మట్టి డ్యామ్ ను అడ్డుకునే దమ్ము రేవంత్ రెడ్డికు ఉందా?.. లేదంటే ఈ గులాబీ సైనికులందరం వెళ్లి అడ్డుకోవాలా?.. అంటూ సవాల్ విసిరారు. రాహుల్ గాంధీని కలిసి.. కర్నాటక సీఎంతో కూర్చుని మాట్లాడి.. పాలమూరు, రంగారెడ్డికి అన్యాయం జరక్కుండా ప్రాజెక్ట్ ఎత్తు పనుల్ని ఆపేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు కొడంగల్ నుంచి వచ్చిన వారు కొంత మంది రేవంత్ ను విమర్శిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క అంటున్నారని అన్నారు. మరోవైపు అచ్చంపేటలో ఎవరో పార్టీ నుండి వెళ్లారని బాధ పడాల్సిన అవసరం లేదని, అంతకంటే మంచి నాయకుడిని కేసీఆర్ నిలబెడుతారని ఆ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కూడా కోరారు. అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరవేసేలా కార్యకర్తలంత కలిసి రావాలన్నారు. అచ్చం పేట సభకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా పొటెత్తారు.



# బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం కసరత్తు

బీసీ రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎన్నికల ప్రక్రియను అటు ప్రభుత్వం, ఇటు ఎన్నికల కమిషన్ వేగవంతం చేస్తోంది. అదే రీతిలో తెలంగాణలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సామాజిక న్యాయానికి అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించాయి. గ్రామ స్థాయిల్లో బలమైన బీసీ అభ్యర్థుల వేటలో అన్ని పార్టీలు పడ్డాయి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన రాజకీయ తప్పులు జరగకుండా జాగ్రత్త పడుతున్నాయి. సరి కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నాయి. అటు అధికార కాంగ్రెస్, ప్రతిపక్షాలయిన బీజేపీ, బీఆర్ఎస్ లు ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అయితే రాష్ట్ర ఎన్నికల సంఘం రేపు నిర్వహించే అధికారుల సమావేశం తర్వాత ఒకటి, రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనుంది. ఈలోగా ఎన్నికల సంఘం అన్ని రాజకీయ పార్టీలతోనూ సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉంది. మరోవైపు బీసీ సంక్షేమ శాఖ గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ జీవో నెంబర్-9ని జారీ చేసింది. ఇలా దేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. గతంలో బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నించినా, అవి న్యాయస్థానాల ముందు నిలబడలేదు. అయితే వీటిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ సిఫారసుల ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఖరారు చేయడం జరిగింది.

## నేటి నుంచే రూ. 5 బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

%+ఎవీజ% బ్రేక్‌ఫాస్ట్ అందుబాటులోకి తేనుంది. ఆ తర్వాత నగర వ్యాప్తంగా 150 ఇందిరమ్మ క్యాంటీన్లలో బ్రేక్‌ఫాస్ట్ అందించనుంది. రోజుకు 25 వేల మందికి మిల్లెట్ టిఫిన్స్ అందించేలా.. జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేసింది. మెనూలో రోజుకో వెరైటీగా.. ఇడ్లీ, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ, మిల్లెట్ ఉప్మా, పూరీలు, పొంగల్ ఉన్నాయి. క్యాంటీన్లు వారానికి ఆరు రోజులు ఓపెన్ చేసి.. ఆదివారం మాత్రం క్లోజ్ చేస్తారు. నగరంలో పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు 2013లో 5 రూపాయల భోజన కార్యక్రమం మొదలైంది. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తరువాత %+ఎవీజ% పరిధిలోని రూ. 5కే భోజనం అందిస్తున్న ఇందిరమ్మ క్యాంటీన్ల స్టాల్స్‌ను అధికారులు కొత్తగా మార్చారు. %+ఎవీజ% పరిధిలో 139 క్యాంటీన్ స్టాల్స్ ఉండగా.. ప్రస్తుతం వీటిని 150కి పెంచారు. ప్రస్తుతం హరే రామ హరే కృష్ణ మూవ్‌మెంట్‌తో కలిసి రూ.5 కే నాణ్యమైన, పౌష్టికమైన భోజనాన్ని అందిస్తున్న బల్దియా.. రూ.5 కే టిఫిన్స్ అందించేలా మరోసారి హరే రామా హరే కృష్ణ మూవ్‌మెంట్‌తో ఒప్పందం చేసుకుంది. ఒక్కో టిఫిన్‌కు రూ.19 ఖర్చవుతుంది. ఇందులో రూ.5 ప్రజల నుంచి తీసుకుంటే, మిగిలిన రూ.14ను %+ఎవీజ% భరిస్తుంది. బస్తీ వాసులు, రోజువారీ కూలీలు, చిన్న ఉద్యోగులకు ఈ స్కీమ్ ఒక వరంలా మారనుందని, ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేస్తామని అధికారులు చెప్తున్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే కుట్ర?

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తం చేస్తోంది. రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే కుట్ర చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా భూ స్థాపితం చేస్తామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యవతి రాథోడ్, మాలోత్ కవిత హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన లంబాడీల ఆత్మగౌరవ సభలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత మాట్లాడారు. తెలంగాణలో లంబాడీలను ఎస్టీ



జాబితా నుంచి తొలగించేందుకు కుట్ర జరుగుతోందని తెలిపారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి ఎవరైనా తొలగిస్తే వారిని రాజకీయంగా భూ స్థాపితం చేస్తామని హెచ్చరించారు. లంబాడీల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సోదరులు వారి హక్కుల కోసం పోరాడాలి.. కానీ ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని పోరాటం చేయడం తగదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యవతి రాథోడ్, మాలోత్ కవిత పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా 108/1979 చట్టం ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారని గుర్తు చేశారు. ఎస్టీ రిజర్వేషన్ లంబాడీల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని తాము ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కొందరు కావాలనే తమ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967